మనసులో మాట
KANCHARLA
కోస్తాంధ్ర
రాజమహేంద్రవరం | కాకినాడ | కోనసీమ
అమలాపురం | తుని | ఏలూరు | భీమవరం
గురువారం 28 మే 2026 పేజీలు 16

# రేపే బక్రీద్..

2026



- త్యాగానికి ప్రతిక..
- ఉదయమే ఈద్ ప్రార్థనలు
- మస్జిద్ లు ముస్తాబు...

# కార్యకర్తలే సైన్యం
# పసుపు దళం బలం

- మండపేట మహానాడులో ఎమ్మెల్యే వేగుళ్ళ
- పది చోట్ల వీడియో కాన్ఫరెన్స్ లు
- అధినేత చంద్రబాబు ప్రసంగాన్ని వీక్షించిన క్యాడర్...
- క్లస్టర్ల లో టీడీపీ పండుగ సందడి



**మండపేట (మనసులో మాట) మే 27**

తెలుగుదేశం పార్టీ కి మొదటి నుండీ కార్యకర్తలే సైన్యం అని రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు అన్నారు. పసుపు దళం బలంతో ముఖ్యమంత్రి ..మిగతా 2లో



2

## సీఎం పర్యటన ఏర్పాట్లను
# పగడ్బందీగా చేయండి

జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్

తుని నియోజక వర్గం ఎన్. చామవరంలో జూన్ 1 న ఉదయం ముఖ్యమంత్రి శ్రీ ఎన్. చంద్రబాబు పర్యటన .. పేదల సేవలో .. ఫించన్ల పంపిణీ కార్యక్రమం .. ప్రజా వేదిక ద్వారా ఎన్. చామవరం గ్రామ ప్రజలు, ఎన్ టీ ఆర్ భరోసా ఫించన్ల లబ్ధిదారులతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముఖాముఖి కార్యక్రమం

## పండుగ వాతావరణంలో
# డిజిటల్ మహానాడు



- కార్యకర్తలే పార్టీకి అసలైన బలం
- తెలుగు జాతి గౌరవమే పార్టీ లక్ష్యం
- ఎన్టీఆర్ ఆశయాలతో ముందుకు సాగుతున్న తెలుగుదేశం పార్టీ
- ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్

**రాజమహేంద్రవరం (మనసులో మాట), మే 27:**


ఈ డిజిటల్ మహానాడులో రాష్ట్ర అభివృద్ధి, పరిశ్రమలు, ఉద్యోగాలు, యువత భవిష్యత్తు, సంక్షేమం, సాంకేతికత, పార్టీ సంస్థాగత బలోపేతం ..మిగతా 2లో

## చిన్నారి ప్రాణం
# కాపాడదాం

16

- 6 నెలల బాబు ప్రాణాంతక వ్యాధితో పోరాటం
- ముఖ్యమంత్రి సహాయనిధి నుండి రూ 8 లక్షలు మంజూరు చేయించిన ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి





మురుగు నీటి శుద్ధి కేంద్రాలు ఏర్పాటుకు..

# సమగ్ర డీపీఆర్ సిద్ధం చేయాలి

2

- గోదావరిలోకి మురుగు నీరు చేరకుండా శాశ్వత చర్యలు తీసుకోవాలి
- జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి

## కార్యకర్తలే సైన్యం..
# పసుపు దళం బలం...

(మొదటిపేజీ తరువాయి)

చంద్రబాబు పాలన అందిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. మండపేట టిడిపి కార్యాలయం ఆవరణ లో బుధవారం టిడిపి జెండా ను ఆయన ఆవిష్కరించి మహానాడు వేడుకలు ప్రారంభించారు. మండపేట నియోజక వర్గంలో పది చోట్ల వర్చువల్ మహానాడు వేదికలు ఏర్పాటు చేశారు. టిడిపి నాయకులు నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు మాట్లాడుతూ .. రెండేళ్ల లో చేసిన అభివృద్ధిని, చేయాల్సిన పనులపై చర్చిస్తామన్నారు. ప్రభుత్వం చేస్తున్న మంచిని ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత పార్టీ కేడర్‌పై ఉందన్నారు.విజనరీ లీడర్ సీబీఎన్ వల్లే రాష్ట్రంలో ఎంతో అభివృద్ధి జరిగిందన్నారు.మహిళలకు 33% రిజర్వేషన్‌పై మంత్రి లోకేశ్ చరిత్రాత్మక నిర్ణయం తీసుకున్నారని కొనియాడారు. మహిళల సాధికారతపై లోకేశ్‌కు ఉన్న నిజమైన నిబద్ధతకు ఇది నిదర్శనం గా పేర్కొన్నారు. మహిళల గురించి మాట్లాడేవారు చాలా మంది ఉన్నా ఇలాంటి నిర్ణయం తీసుకునే నాయకుడు లోకేశ్ అన్నారు. మహిళలకు రాజకీయంగా సమాన అవకాశాలు కల్పించాలనే ఆలోచన స్పష్టంగా కనిపిస్తోందన్నారు. ఎన్టీఆర్ స్థాపించిన టీడీపీ బడుగు బలహీన వర్గాల పార్టీ అన్నారు.మహానాడులో చారిత్రాత్మక తీర్మానాన్ని ప్రవేశపెట్టిన యువనేత నారా లోకేశ్ ను అభినందించారు. పార్లమెంటు బిల్లుతో సంబంధం లేకుండా మహిళలకు రిజర్వేషన్ కల్పిస్తామని లోకేశ్ ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.2029 సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ మహిళలకు 33% సీట్లు ఇస్తామని లోకేశ్ చెప్పారన్నారు. పేద వర్గాలకు టిడిపి అండ గా ఉంటుందన్నారు. ఈ రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమం రెండు టిడిపి వల్లే సాధ్యమైందన్నారు. చంద్రబాబు , లోకేశ్ సారథ్యంలో పార్టీ 2029 ఎన్నికలో తిరిగి విజయం సాధిస్తుందని పేర్కొన్నారు. మహానాడు కార్యక్రమం నిర్వహిస్తున్న మండపేట రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ను ఎమ్మెల్యే సందర్శించారు. మండపేట తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో జరిగిన డిజిటల్ మహానాడు కార్యక్రమం లో రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు పాల్గొన్నారు. రాయవరం మండలం చెల్లూరు బలుసు సోమరాజు అన్నపూర్ణమ్మ కళ్యాణ మండపం లో నిర్వహించిన వేడుకల్లో ముఖ్య అతిథిగా విచ్చేశారు. కపిలేశ్వరపురం మండలం అచ్చుతాపురం రెడ్డి ప్రసాద్ అతిథి గృహంలో నిర్వహించిన మహానాడు వేడుకలు లో ఎమ్మెల్యే వేగుళ్ళ పాల్గొన్నారు. కపిలేశ్వరపురం శ్రీ వీరవెంకట సత్యనారాయణ ఫంక్షన్ హాల్, శ్రీ వీరవెంకట సత్యనారాయణ ఫంక్షన్ హాల్2, లతో పాటు 10 క్లస్టర్ లలో జరిగిన మహానాడు వేడుకల్లో ఆయన పాల్గొని కార్యకర్తల తో సమావేశమయ్యారు. కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా తను ఆదుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఆయా చోట్ల నుండి కార్యకర్తలు నాయకులు, పెద్ద తెర పై అమరావతి నుండి పార్టీ అధినేత లు చంద్రబాబు, లోకేష్ ల ప్రసంగాలు వీక్షించారు.

# సీఎం పర్యటన ఏర్పాట్లను పగడ్బందీగా చేయండి

- **జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్**

**తుని (మనసులో మాట) మే 27.**

పేదల సేవలో.. ఎన్టీఆర్ భరోసా ఫించన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా జూన్ నెల 1 న సోమవారం ఉదయం 11 గంటలకు కాకినాడ జిల్లా తుని నియోజక వర్గం ఎన్. చామవరం పర్యటనకు ముఖ్యమంత్రి ఎన్. చంద్రబాబు నాయుడు రానున్నారని, ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయడానికి అవసరమైన అన్ని ఏర్పాట్లను ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పగడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీ ఎం. ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. బుధవారం మధ్యాహ్నం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్, డిఆర్ఓ డి. తిప్పేనాయక్, ముఖ్యమైన జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించిన అనంతరం జిల్లా కలెక్టర్ ఎం. ఎన్. హరేంధిర ప్రసాద్ ఎన్. చామవరం గ్రామాన్ని, గ్రామ సచివాలయం వద్ద ఏర్పాటు చేయనున్న ప్రజా వేదిక, హెలిప్యాడ్, తదితర ఏర్పాట్లను జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ తో కలిసి పరిశీలించారు. అనంతరం, ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లపై తుని మునిసిపల్ ఆఫీస్ కౌన్సిల్ హాల్లో మండల, మునిసిపల్, డివిజన్, జిల్లా అధికారులతో, జాయింట్ కలెక్టర్ తో కలిసి జిల్లా కలెక్టర్ ఎం. ఎన్. హరేంధిర ప్రసాద్ సమీక్షా సమావేశం నిర్వహించి, ఆయా శాఖల అధికారులు చేయాల్సిన ఏర్పాట్లపై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఎం. ఎన్ . హరేంధిర ప్రసాద్ మాట్లాడుతూ జూన్ నెల 1 న ఉదయం సుమారు 10:45 గంటలకు ముఖ్యమంత్రి శ్రీ ఎన్. చంద్ర బాబు నాయుడు ఎన్. చామవరం హెలిప్యాడ్ వద్ద దిగి, గ్రామంలో , గ్రామ సచివాలయం వద్ద ఏర్పాటు చేసిన ప్రజా వేదిక వద్దకు చేరుకుని, గ్రామ ప్రజలతో, ఫించన్ లబ్ధి దారులతో ఇంటరాక్ట్ అవుతారని, ప్రభుత్వ పథకాలపై ఏర్పాటు చేసిన స్టాల్స్ ను చూస్తారని, అనంతరం కొంతమంది పింఛన్ లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి వారికి ఫించన్ అందించి , వారితో ఇంటరాక్ట్ అవుతారని కలెక్టర్ వివరించారు. అనంతరం, హెలిప్యాడ్ సమీపంలో ఏర్పాటు చేసిన పొలిటికల్ మీటింగ్ లో పాల్గొంటారని తెలిపారు. ఈ సందర్భంగా, కలెక్టర్ మాట్లాడుతూ హెలిప్యాడ్ ఏర్పాట్లను నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారం ఆర్ అండ్ బి ఇంజనీర్లు వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే , ఎన్. చామవరం గ్రామ సచివాలయం వద్ద ఏర్పాటు చేసిన ప్రజావేదిక వద్ద వేదిక, గ్రామ లబ్ధిదారులకు నీడ , కుర్చీలు, త్రాగు నీరు తదితర సదుపాయాలను పకడ్బందీగా ఏర్పాటు చేయాలని పెద్దాపురం , కాకినాడ ఆర్డిఓ లు శ్రీధర్, మల్లిబాబు, డిఆర్డియే ఏపీడీ ఎం ఎం జిలానీ తదితర అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అలాగే మైక్, ఎల్ ఈడీ స్క్రీన్స్ లను, మీడియా ఏర్పాట్లను సమాచార శాఖ అధికారులు ఏర్పాటు చేయాలని డిడి తిమ్మప్ప ను కలెక్టర్ ఆదేశించారు.

కార్యక్రమాలకు హాజరైయ్యే ప్రజలకు త్రాగునీరు ఏర్పాటు చేయాలని ఆర్డబ్ల్యూఎస్ ఎస్ ఈ ని ఆదేశించారు.అలాగే ఎన్ . చామవరం గ్రామ మొత్తం ప్రొఫైల్ ను తయారు చేయాలని, గ్రామ పంచాయతీ అధికారులను , ఎంపీడీఓ, డైఆర్డీయే అధికారులను కలెక్టర్ ఆదేశించారు. గ్రామంలో ఉన్న ప్రభుత్వ భవనాలు , స్కూల్, అంగన్ వాడి కేంద్రాలు, సచివాలయం, రైతు సేవ కేంద్రాలు, వ్యవసాయం, వరి, మామిడి ఇతర హార్టికల్చర్ పంటలు, పాడిపంట, మన మిత్ర వాట్సప్ సేవలు, పీజీఆర్ ఎస్ , ధాన్యం సేకరణ, రేషన్ పంపిణీ , హెల్త్ సబ్ సెంటర్ ,సదుపాయాలు, రీ సర్వే, ఇతర రిసోర్స్ లపై, ప్రభుత్వ సంక్షేమం, అభివృద్ధి పథకాలు, ప్రభుత్వ కార్యక్రమాలపై , సూపర్ సిక్స్ ప్రభుత్వ పథకాల లబ్ధి దారుల వివరాలపై , సమస్యలపై సమగ్ర సమాచారంతో కూడిన గ్రామ , మండల , నియోజకవర్గ, జిల్లా నివేదికలను ఆయా శాఖల అధికారులు వెంటనే సిద్ధం చేయాలని ఆయా శాఖల అధికారులను, సీపీఓ త్రినాథ్ లను కలెక్టర్ ఆదేశించారు. అలాగే , ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్న దృష్ట్యా డీఎంహెచ్ఓ , వైద్య ఆరోగ్యశాఖ అధికారులు సమన్వయంతో మెడికల్ క్యాంపులు, మందులు, ఓఆర్ఎస్ ప్యాకెట్లను ఎక్కువ మోతాదులో అందుబాటులో ఉంచాలని కలెక్టర్ ఆదేశించారు.

# పండుగ వాతావరణంలో డిజిటల్ మహానాడు

(మొదటిపేజీ తరువాయి)

వంటి అంశాలపై కీలక తీర్మానాలు ప్రవేశపెట్టనున్నట్లు రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) తెలిపారు. "తెలుగు రాష్ట్రాలు అభివృద్ధి చెందాలి... తెలుగు వారు గర్వంగా జీవించాలి"... అదే తెలుగుదేశం పార్టీ లక్ష్యమని ఎమ్మెల్యే ఆదిరెడ్డి అన్నారు. రాష్ట్ర శ్రేయస్సు, తెలుగు ప్రజల భవిష్యత్తు కోసం టీడీపీ ఎప్పటికప్పుడు కృషి చేస్తుందని స్పష్టం చేశారు. తెలుగుదేశం పార్టీ అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న “డిజిటల్ మహానాడు - 2026” కార్యక్రమం రాజమహేంద్రవరం సిటీ నియోజకవర్గంలో మొదటి రోజు బుధవారం పండుగ వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. నగర టీడీపీ ఆధ్వర్యంలో రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ సారథ్యంలో నగరంలోని పలు ప్రాంతాల్లో భారీ ఎత్తున డిజిటల్ మహానాడు నిర్వహించారు. పార్టీ శ్రేణులు, క్లస్టర్ ఇన్‌చార్జులు, బూత్ కమిటీ సభ్యులు, కుటుంబ సాధికార సారథులు, వార్డు కమిటీలు, కార్పొరేషన్ డైరెక్టర్లు, ఎండోమెంట్స్ కమిటీ సభ్యులు, యువత, మహిళలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని మహానాడును విజయవంతం చేశారు.

**కార్యకర్తలకు మహానాడు ఒక పండుగ..**

క్వారీ ఏరియాలోని బీఎన్ఆర్ ఫంక్షన్ హాల్ వద్ద మీడియాతో మాట్లాడిన ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మహానాడు అనేది తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు ఒక భావోద్వేగ పండుగ అన్నారు. పసుపు సైనికులు ప్రతి ఏడాది ఎంతో ఆసక్తిగా ఎదురు చూసే వేడుక మహానాడని అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా నెలకొన్న కొన్ని పరిస్థితుల దృష్ట్యా ఈ సారి మహానాడును డిజిటల్ విధానంలో నిర్వహించాలని పార్టీ నిర్ణయించిందన్నారు. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ నాయకత్వంలో మొట్ట మొదటి సారిగా జరుగుతున్న ఈ మహానాడు చరిత్రాత్మకమని అభివర్ణించారు. రాష్ట్ర వ్యాప్తంగా వేలాది క్లస్టర్లను యూనిట్లుగా తీసుకుని గ్రామ స్థాయి నుండి పార్టీ నిర్మాణాన్ని మరింత పటిష్ఠం చేసే దిశగా కార్యక్రమాలు చేపడుతున్నామని చెప్పారు.టీడీపీ చేపట్టిన క్లస్టర్, క్యూబ్ వ్యవస్థల వల్ల క్షేత్ర స్థాయిలో నాయకత్వం మరింత బలపడుతోందని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు అన్నారు. పార్టీ నిర్మాణాన్ని బూత్ స్థాయి వరకు తీసుకెళ్లడంలో ఈ విధానం అద్భుత ఫలితాలు ఇస్తోందన్నారు. పని చేసే వారికే పార్టీలో ప్రాధాన్యత ఉంటుందన్న నారా లోకేష్ సందేశం కార్యకర్తల్లో కొత్త ఉత్సాహాన్ని నింపిందన్నారు.

## మురుగు నీటి శుద్ధి కేంద్రాలు ఏర్పాటుకు..
# సమగ్ర డీపీఆర్ సిద్ధం చేయాలి

**రాజమహేంద్రవరం (మనసులో మాట), మే 27:**

జిల్లాలో గోదావరి నదిలోకి చేరుతున్న మురుగు నీటి ప్రవాహాలను పూర్తి స్థాయిలో నియంత్రించేందుకు మురుగు నీటి శుద్ధి కేంద్రాలు ఏర్పాటు చేయడానికి అనువైన ప్రదేశాలను గుర్తించి సమగ్ర డీటైల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ (డీపీఆర్) సిద్ధం చేయాలని కలెక్టర్ కీర్తి చేకూరి అధికారులను ఆదేశించారు. బుధవారం బొమ్మూరు కలెక్టరేట్ నుంచి ఉమ్మడి తూర్పు పశ్చిమ గోదావరి జిల్లాల పబ్లిక్ హెల్త్, మున్సిపల్, ఆర్‌డబ్ల్యూఎస్, పంచాయతీరాజ్ శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన కలెక్టర్, జిల్లాలో నూతనంగా ఎస్‌టీపీలు ఏర్పాటు చేసే అంశంపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ గోదావరి నది జలాలు కాలుష్య నివారణ చర్యల కోసం ఆరు జిల్లాల పరిధిలో రూ.100 కోట్ల నిధులు మంజూరు చేయనున్నట్లు ప్రకటించిన నేపథ్యంలో జిల్లాలో అత్యవసర ప్రాధాన్యత కలిగిన ప్రాంతాలను గుర్తించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. రాజమహేంద్రవరం అర్బన్, రూరల్ ప్రాంతాల నుంచి వెలువడుతున్న డ్రెయినేజీ నీరు ఏ కాలువల ద్వారా గోదావరిలో కలుస్తోందో క్షేత్ర స్థాయిలో పరిశీలించి పూర్తి స్థాయి విశ్లేషణ చేయాలని తెలిపారు. ముఖ్యంగా నదిలోకి మురుగు నీరు చేరుతున్న అవుట్‌ఫాల్ పాయింట్లు, ప్రధాన డ్రెయినేజీ ఛానెళ్లు, జనసాంద్రత ఎక్కువగా ఉన్న ప్రాంతాలను గుర్తించి అక్కడ ఎస్‌టీపీలు ఏర్పాటు చేసే అవకాశాలను పరిశీలించాలని ఆదేశించారు. ప్రతిపాదిత ఎస్‌టీపీ సామర్థ్యం, భూసేకరణ అవసరాలు, విద్యుత్తు సదుపాయాలు, మురుగు నీటి ప్రవాహ పరిమాణం, భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని సాంకేతిక ప్రమాణాలతో సమగ్ర ప్రాజెక్టు నివేదిక సిద్ధం చేయాలని తెలిపారు. అలాగే మున్సిపల్, పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యూఎస్, పబ్లిక్ హెల్త్ శాఖలు సమన్వయంతో పనిచేసి ఇప్పటికే ఉన్న డ్రెయినేజీ నెట్‌వర్క్, మురుగు నీటి విడుదల పాయింట్లు, భౌగోళిక పరిస్థితులు, భవిష్యత్తు పట్టణ విస్తరణ అంశాలను పరిగణనలోకి తీసుకుని కార్యాచరణ రూపొందించాలన్నారు. ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రజల అభిప్రాయాలు సేకరించి ప్రజలకు ఇబ్బంది కలగకుండా, పర్యావరణ ప్రమాణాలకు అనుగుణంగా ఎస్‌టీపీలు ఏర్పాటు చేసే విధంగా ప్రతిపాదనలు సిద్ధం చేయవలసి ఉందని కలెక్టర్ కీర్తి చేకూరి తెలియజేశారు.

మనసులో మాట

# రైతులపాలిట రాక్షసంగా ప్రవర్తిస్తున్న కూటమి ప్రభుత్వం

• **పాటంశెట్టి సూర్యచంద్ర**

**జగ్గంపేట (మనసులో మాట) మే 27**

ఏలేరు నదిలో అక్రమంగా ఇసుక తోలడం వల్ల ఏలేరు లోతు అయ్యి కాలువలు మెరక అవడం వల్ల కాలువలకు నీరు వెళ్లకపోవ దం వల్ల పంటలు ఎండిపోయి రైతులు ఎన్నో ఇబ్బందులు కష్టాలు పడటం జరుగుతుంది. గత ఎన్నో సంవత్సరాల నుండి ఏలేరులో ఇసుక తీయకూడదని రైతులందరూ మొరపె ట్టుకుంటున్నా సరే గత రెండు సంవత్సరాల నుండి జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ వారి కుమారుడు జ్యోతుల నవీన్ అనుచ రుల ఆధ్వర్యంలో ఏలేరులో అక్రమ ఇసుక రవాణా జరుగుతుందని పాటంశెట్టి సూర్య చంద్ర తెలిపారు.జగ్గంపేట నియోజకవర్గంలో 200 కోట్ల రూపాయల ఇసుక, మట్టి ,గ్రావెల్ అక్రమ రవాణా జరుగుతుందని అధికారులకు ఎన్నోసార్లు ఫిర్యాదు చేసినా ఎమ్మెల్యే అధికార బలం వల్ల అధికారులు చర్యలు తీసుకోవడం లేదన్నారు. ఈరోజు కిర్లంపూడి మండలం శృంగరాయునిపాలెం,కృష్ణవరం గ్రామాల పరిధిలో ఏలేరులో 20 అడుగుల లోతుతో అక్రమంగా ఇసుక తీయడాన్ని రైతులతో కలిసి అడ్డగించి లారీలను ప్రొక్లైనర్ లను పో లీసులకు హ్యాండోవర్ చేయడం జరిగిందని పాటంశెట్టి సూర్యచంద్ర తెలిపారు.





కూటమి ప్రభుత్వం రైతుల ప్రభుత్వం కాదని రైతుల పాలిట రాక్షస ప్రభుత్వం అని పాటం శెట్టి సూర్యచంద్ర ఆరోపించారు. అవినీతి అక్రమాలను నిరూపిస్తుంటే మాపై అక్రమం గా అన్యాయంగా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు బనాయిస్తున్నారని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ వారి కుమారుడు నవీన్ మాపై ఎన్ని తప్పుడు కేసులు పెట్టినా వీరు చేసే అవినీతి అక్రమా లపైనా మరియు జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి కోసం ప్రజల పక్షాన తమ గళం ఎప్పుడూ వినిపిస్తూనే ఉంటామని సూర్య చంద్ర స్పష్టం చేశారు. అక్రమంగా ఇసుక తోలుతున్న లారీని లోడింగ్ చేస్తున్న ప్రొక్లైనర్ ను కిర్లంపూడి పోలీస్ వారికి అప్పగించడం జరిగిందని సూర్యచంద్ర తెలిపారు.



# నగర ప్రజలకు బక్రీద్ శుభాకాంక్షలు

• **కమిషనర్ రాహుల్ మీనా**

**రాజమహేంద్రవరం (మనసులో మాట), మే 27:**

పవిత్రమైన బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకుని నగరంలోని ముస్లిం సోదర సోదరీమణులకు కమిషనర్ రాహుల్ మీనా శుభా కాంక్షలు తెలిపారు. ప్రేమ, సహనం వంటి సద్గుణాల సందేశమే బక్రీద్ అని.. నమ్మిన సిద్ధాంతం కోసం చివరికి కుమారుడు ఇస్మా యిల్ ప్రాణ త్యాగానికి కూడా సిద్ధపడిన దైవ ప్రవక్త హజరత్ ఇబ్రహీం జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శమన్నారు. భక్తినీ, త్యాగ గుణాన్ని బక్రీద్ చాటి చెబుతుందని.. సన్మార్గంలో జీవనాన్ని కొన సాగించే సందేశాన్ని మానవాళికి అందిస్తుందని తెలిపారు. భక్తి శ్రద్ధలతో, ఆనందోత్సాలతో ఈ పండుగను జరుపుకోవాలని.. అల్లాహ్ దీవెనలతో నగర ప్రజలకు సకలశుభాలు కలగాలని ఆకాంక్షించారు.

# జగ్గంపేట నియోజకవర్గంలో.. వైభవంగా డిజిటల్ మహానాడు

• **ఎల్ఈడీ స్క్రీన్లపై వర్చువల్ గా వీక్షించిన జ్యోతుల నవీన్**

**జగ్గంపేట (మనసులో మాట) మే 27**





తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తు న్న మహానాడు 2026 కార్యక్రమంలో భాగంగా జగ్గంపేట మండలం ఇర్రిపాక గ్రామంలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ స్వగృహంలో డిజిటల్ మహానాడు అత్యంత వైభవంగా నిర్వహించబడింది. క్లస్టర్ 8 ఇన్చార్జి బస్వా చిన్నబాబు ఆధ్వర్యంలో ఏర్పాటుచే సిన ఈ కార్యక్రమానికి కాకినాడ జిల్లా టిడిపి అధ్య క్షుడు జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్, ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ సతీమణి మణిమ్మ ముఖ్య అతిథులుగా హాజరయ్యా రు.తొలుత టిడిపి వ్యవస్థాపక అధ్యక్షుడు , పద్మశ్రీ డాక్టర్ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఎల్ఈడీ స్క్రీన్లపై డిజిటల్ మహానాడును వర్చువల్ గా వీ క్షించారు. కార్యకర్తలు, నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సాహంగా కార్యక్రమాన్ని తిలకించారు. అనంతరం జగ్గంపేట క్షత్రియ పరిషత్ లో నిర్వ హించిన జగ్గంపేట క్లస్టర్ ఇన్చార్జి దేవరపల్లి మూర్తి ఆధ్వర్యంలో నిర్వహించిన డిజిటల్ మహానాడు, జగ్గంపేట లక్ష్మీ గణపతి ఫంక్షన్ హాల్ లో కిర్లంపూడి 10 క్లస్టర్ ఇంచార్జ్ పాఠం శెట్టి మురళీకృష్ణ ఆధ్వ ర్యంలో నిర్వహించిన డిజిటల్ మహానాడు, గండేప ల్లి మండలం ఉప్పలపాడు క్లస్టర్ ఇన్చార్జి అడబాల భాస్కరరావు ఆధ్వర్యంలో జెడ్ రాగంపేట పరిణయ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన డిజిటల్ మహానాడు లోను ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా జ్యోతుల నవీన్ మాట్లాడుతూ, ఇంధన పొదుపు లక్ష్యంగా రాష్ట్రవ్యాప్తంగా 1883 క్లస్టర్లలో డిజిటల్ మహానాడు నిర్వహిస్తున్నామని తెలిపారు. జగ్గంపేట నియోజకవర్గంలోనే 12 క్లస్టర్లలో ఈ కార్యక్రమం విజయవంతంగా సా గుతోందని పేర్కొన్నారు. వాహనాల రాకపోకలు తగ్గినప్పటికీ కార్యకర్తల్లో ఉత్సాహం ఏమాత్రం తగ్గలేదని, డిజిటల్ విధానం ద్వారా ఇంధనంతో పాటు సమయం, వ్యయం కూడా ఆదా అవుతోం దని వివరించారు.తెలుగుదేశం పార్టీ లక్ష్యాలు, రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కా ర్యక్రమాలను ప్రతి గడపకు చేర్చడమే మహానాడు ప్రధాన ఉద్దేశమని స్పష్టం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందని, కార్యకర్తలు సైనికుల్లా పనిచేసి పార్టీ విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.ఈ కార్య క్రమంలో టిడిపి నాయకులు, క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్చార్జిలు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సామర్లకోటలో ఘోర రోడ్డు ప్రమాదం

• **ఇద్దరు మృతి**

**సామర్లకోట (మనసులో మాట) మే 27:**

సామర్లకోట కెనాల్ రహదారిలో బుధవారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఆటో డ్రైవర్ తో సహా ఒక మహిళ మృతి చెందగా, మరో ఐదుగురు మహిళలు తీవ్ర గాయాలకు గురయ్యారు. గాయపడ్డ బాధితులను వైద్య చికిత్సల నిమిత్తం కాకినాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కాకినాడ నుండి కొందరు మహిళలు బ్రతుకుతెరువు నిమిత్తం చేపలు గంపలతో సామర్లకోట వస్తుండగా, సామర్లకోట నుండి కాకినాడ వెళుతున్న లారీ ఢీకొట్టడంతో ప్రమాదవ సంభవించిన ట్లు పోలీసులు తెలిపారు. ప్రమాద ఘటనలో ఆటో డ్రైవర్ వెదిపల్లి ప్రేమ కుమార్, గంపల చిట్టెమ్మ అనే మహిళ ప్రమాద ఘటనలో మృతి చెందారు. గరికిన సింహాద్రి, రామిసెట్టి నాగమణి, వెర్రిపల్లి చిట్టమ్మ, మేకల పోలీశ్వరి, దొడ్డి సత్యవతి అనే మహిళలు తీవ్ర గాయాలకు గురయ్యారు. బాధితులంతా పిఠాపురం నియోజకవ ర్గ ఉప్పాడ, అమీనాబాద్ ప్రాంతాలకు చెందిన వారిగా పోలీసులు గుర్తించారు. ప్రమాదం ఘటనపై ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బాధితులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ హరేంద్ర ప్రసాద్, ఇతర అధికారులను ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశించారు. మృతిచెందిన ఇద్దరూ, గాయాల గురైన మహిళలు కూడా ఉప్పాడ ప్రాంతానికి చెందినవారు కావడంతో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్పందించినట్లు స్థానికులు వివరించారు. బ్రతుకుతెరువు నిమిత్తం కాకినాడ రూరల్ మట్లపాలెం నుండి చేపలు గంపలతో ప్రతినిత్యం ఈ మహిళలు సామర్లకోటకు తరలిరావడం జరుగు తుందని పోలీసులు తెలిపారు. ప్రమాద ఘటన పై సర్కిల్ ఇన్స్పె క్టర్ కృష్ణ భగవాన్ ఆధ్వర్యంలో పోలీసులు దర్యాప్తు చేపట్టారు.



# వైసిపి ప్రభుత్వ హయాంలో అడ్డగోలుగా కార్పొరేషన్ సొమ్ములను దోచుకున్న ఎం జి కే కిషోర్

• **టిడిపి ఇన్చార్జ్ పిల్ల లక్ష్మీ ప్రసన్న ఆరోపణ**

**కాకినాడ (మనసులో మాట) మే 27**



గత వైసిపి ప్రభుత్వ హయాంలో అడ్డగోలుగా కార్పొ రేషన్ సొమ్ములను దోచుకున్న ఎం జి కే కిషోర్, కల్లు మూసుకుపోయి అవాస్తవాలు మాట్లాడుతున్నాడని తెలుగుదేశం పార్టీ 22 వ డివిజన్ ఇంచార్జ్ పిల్ల లక్ష్మీ ప్రసన్న తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు నిర్వ హించిన పత్రిక విలేకరుల సమావేశంలో మిమర్శించా రు. ఈ సందర్భంగా పిల్ల లక్ష్మీ ప్రసన్న మాట్లాడుతూ మాజీ కార్పొరేటర్ కిషోర్ తన అవినీతిని కప్పిపుచ్చుకు నేందుకు కూటమి ప్రభుత్వం పై బురద జల్లుతూ, గత వైసిపి ప్రభుత్వంలో కార్పొరేషన్ సొమ్ముతో ఒంటికి పట్టిన కొవ్వుతో అవాస్తవాలు మాట్లాడు తున్నాడని, ఎం.ఎస్.ఎన్. చారిటీస్ మైదానాన్ని చెత్తతో నింపేందుకు ప్రయత్నం చేస్తే తాము అడ్డుకున్నామని, ఎమ్మెల్యే కొండబాబు సహకారం తో గ్రావెల్ తో గ్రౌండ్ అభివృ ద్ధి చేయడం జరిగిందని, తన అక్రమ సంపాదన కోసం మాజీ కార్పొరేటర్ కిషోర్ జగన్నాధపురం చిన్న మార్కె ట్లో తన అనుచరులు చేత గోడ్డు మాంసం ఇక్కయించి, మటన్ వ్యాపారస్తులకు చెడ్డ పేరు వచ్చే విధంగా వ్యవహరించాడని ఆరోపించారు.

# పెద్దాపురం నియోజకవర్గంలో కోలాహలంగా మహానాడు

**పెద్దాపురం (మనసులో మాట) మే 27;**

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నిర్వహించిన డిజిటల్ మహానాడు వేడుకలు పెద్దాపురం నియోజకవర్గంలో బుధవారం కోలాహలంగా జరిగాయి. సామర్ల కోట పి.వేమవరం, పెద్దాపురం తదితర ప్రాంతాల్లో డిజిటల్ మహానాడు నిర్వహించారు. ఎమ్మెల్యే నిమ్మకాయల చాలా గొప్ప మాట్లాడుతూ స్వర్గీయ ఎన్టీ రామారావు ప్రారంభించిన తెలుగుదేశం పార్టీ నిరంతరం ప్రజల కోసం సేవలు అందిస్తుందన్నారు. జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు, వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ ఆధ్వర్యంలో క్షేత్రస్థాయి నుండి తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని ఎమ్మెల్యే చినరాజప్ప వివరించారు. సామర్లకోటలో పార్టీ మండల శాఖ అధ్యక్షుడు బడుగు శ్రీకాంత్, అడబాల కుమార్ స్వామి, కంటే బాబు, యార్లగడ్డ రవిచంద్ర, మహిళ నేత రామలక్ష్మి, కాపువరపు కుమార్ తదితర నేతలు డిజిటల్ మహానాడులో పాల్గొన్నారు. పి.వేమవరంలో పార్టీ రూరల్ మండల అధ్యక్షుడు ముసిరెడ్డి శ్రీరాములు అధ్యక్షతన డిజిటల్ వేడుకలు నిర్వహించారు. ఎమ్మెల్యే చినరాజప్ప మనవడు,





చిన్నారి నిమ్మకాయల ఆర్యా రాజప్ప ప్రత్యేక ఆకర్షణగా నిలిచాడు. అచ్చంపేటలో తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు నిమ్మకాయల రంగనాథ్ ఇతర నేతలు డిజిటల్ మహానాడు నిర్వహించారు. పెద్దాపురంలో రాజా సూరిబాబు రాజు అధ్యక్షతన వివిధ పార్టీలకు చెందిన నేతలు కార్యకర్తలకు ఎమ్మెల్యే నిమ్మకాయలు చిన రాజప్ప పార్టీ కండవాలతో స్వాగతం పలికారు. పెద్దాపురం నియోజకవర్గంలో డిజిటల్ మహానాడు తొలి రోజు పోలాహలంగా సాగింది. రండి సత్యనారాయణ, పడాల వీరబాబు, గోల్టి సత్యనారాయణ, చుంద్రు బలరాం, గంగాధర్, పార్టీ నేతలు కార్యకర్తలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## రూరల్ పోలీసులకు వాహనం సమకూర్చిన ఎమ్మెల్యే

- ప్రారంభించిన ఎస్పీ అస్మి

**తాడేపల్లిగూడెం (మనసులో మాట) మే 27 :**

శాంతిభద్రతల విషయంలో ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తామని పోలీస్‌సూపరింటెండెంట్ అద్నాన్‌నయీం‌అస్మి‌అన్నారు.బుధవారం తాడేపల్లిగూడెం రూరల్ పోలీసులకు ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ సహకారంతో జీపును అందజేశారు.పోలీస్‌శాఖకు ఎమ్మెల్యే శ్రీనివాస్ అందిస్తున్న సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు.డీఎస్పీ డి.విశ్వనాథ్, సీఐలు బీ.ఆది ప్రసాద్, రవికుమార్, ఎస్సైలు పాల్గొన్నారు.

## భారత తొలి ప్రధాని నెహ్రూ 62వ వర్ధంతి

**కాకినాడ (మనసులో మాట) మే 27**



కాకినాడ టిటిడి సెంటర్ లో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాకు చెందిన స్వాతంత్ర్య సమర యోధులు 1964 లో ప్రతిష్ఠించిన నెహ్రూ బస్ట్ విగ్రహం నిలపాలని సామాజిక వేత్త దూసర్లపూడి రమణరాజు కూటమి ప్రభుత్వన్ని కోరారు. భారత దేశ తొలిప్రధాని జవహర్ లాల్ నెహ్రూ 62 వర్ధంతి సందర్భంగా ప్రముఖ సామాజిక వేత్త దూసర్లపూడి రమణరాజు ఆయన బుధవారం నివాళు లర్పించారు. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలోని స్వాతంత్ర్య సమర యోధులు సమైక్యంగా అప్పటి బాలాజీ చెరువు సెంటర్ ఇప్పటి స్థానిక టిటిడి జంక్షన్ లో 1964 లో నెహ్రూ మరణానంతరం బస్ట్ సైజ్ విగ్రహాన్ని ప్రతిష్ట చేసిన ప్రదేశంలో ఫ్లెక్సీ చిత్రపటాన్ని ఉంచి పూలమాలతో శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా రమణరాజు మాట్లాడుతూ ఏ పార్టీ వారైనా దివంగత దేశ ప్రధానులను స్వాతంత్ర్య సమర యోధుల స్మారకాలను గౌరవించాలన్నారు. నెహ్రూ సెంటర్ గా ఉభయ తెలుగు రాష్ట్రాల్లో పేరెన్నిక గన్న నెహ్రూ బస్ట్ సైజ్ విగ్రహాన్ని పునః నిర్మాణం చేయాలని కూటమి ప్రభుత్వాన్ని కోరారు. పార్కులో విగ్రహాన్ని పార్కులోనే ఉంచి ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా 1964 నాటి పూర్వ యధాస్థానంలో చరిత్రకు సాక్ష్యంగా నెహ్రూ బస్ట్ సైజు విగ్రహం నెలకొల్పే గౌరవప్రద చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. వృద్ధులకు బట్టర్ మిల్క్ ప్యాకెట్లు వితరణ గా అందించారు.

## ఉచితంగా రక్త పరీక్షలు

**కాకినాడ (మనసులో మాట) మే 27**

స్థానిక బోటు క్లబ్ ఉద్యానవనం లో లయన్స్ క్లబ్ కాకినాడ జేమ్స్ ఆధ్వర్యంలో వాకర్స్ కు ఉచితంగా రక్త పరీక్షలు బుధవారం జరిగాయి. ఈ సందర్భంగా క్లబ్బు వ్యవస్థాపకులు ఎల్. కృష్ణ మూర్తి మాట్లాడుతూ ఆహార నియమాలు పాటించడంతో పాటు వ్యాయామం ద్వారా మధు మేహం నియంత్రణ లో ఉంటుందని వివరించారు. వైద్యుల సూచనల మేరకు మందులు వాడాలన్నారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ సంఘు అధ్యక్షుడు అడబాల రత్న ప్రసాద్ ,కార్యదర్శి డాక్టర్ దాసరి శ్రీధర్, సూర్యనారాయణ, దివ్య, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.



## నవయుగ వైతాళికుడు కందుకూరి వీరేశలింగం

- డాక్టర్.రాఘవేంద్రరావు

**కాకినాడ (మనసులో మాట) మే 27**



ప్రముఖ సంఘ సంస్కర్త, బహుముఖ ప్రజ్ఞాశాలి కందుకూరి వీరేశలింగం తెలుగు జాతికి నవయుగ వైతాళికుడు అని రాష్ట్ర మెడికల్ ఎడ్యుకేషన్ మాజీ డైరెక్టర్ డాక్టర్. రాఘవేంద్రరావు బుధవారం తెలిపారు . స్థానిక బోటు క్లబ్ ఉద్యానవనంలో వాకర్స్ సంఘం ఆధ్వర్యంలో కందుకూరి వీరేశలింగం 108 వ వర్ధంతి ని ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్త్రీ విద్యకి ఉద్యమించి ప్రచారం చేయడమే గాక బాలికల కొరకు పాఠశాలను ప్రారంభించారని అన్నారు. హేతువాది అయిన వీరేశలింగం బాల్య వివాహాలకు, కుల నిర్మూలనకు అకుంఠిత దీక్షతో పనిచేశారని తెలిపారు . మూఢ విశ్వాసాలు, సనాతన ఆచారాలపై పోరాటం చేశారన్నారు. పునర్వివాహాలను ప్రోత్సహించిన వీరేశలింగం 130 కి పైగా గ్రంధాలు రాశారని చెప్పారు . అనేక ఇంగ్లీషు, సంస్కృత గ్రంథాలను తెలుగులోకి అనువదించారని తెలిపారు . సమాజ సేవ కొరకు హితకారిణి అనే ధర్మ సంస్థను స్థాపించి తన యావదాస్తిని దానికిచ్చేసిన దాన కర్ణుడు వీరేశలింగం అని అన్నారు. 1919 మే 27 వ తేదిన ఆయన మృతి చెందారని డాక్టర్.రాఘవేంద్రరావు తెలిపారు. వాకర్స్ సంఘు అధ్యక్షుడు అడబాల రత్న ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రసాద్ నాయుడు, చింతపల్లి సుబ్బారావు, గోపి తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ అభివృద్ధికి భారీ విరాళం

## శ్రీ మద్ది ఆంజనేయస్వామి దేవస్థానానికి..

**జంగారెడ్డిగూడెం మే 27 మనసులో మాట**



ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం మండలం, గురవాయిగూడెం గ్రామంలో వేంచేసియున్న శ్రీ మద్ది ఆంజనేయ స్వామి వారి దేవస్థానం నందు భక్తుల సౌకర్యార్థం 8 రూములతో శ్రీ రామ సదనం పేరుతో నిర్మించనున్న విశ్రాంతి భవనమునకు జంగారెడ్డిగూడెం వాస్తవ్యులు అబ్బిన దత్తాత్రేయ, సత్యవతి, దంపతులు , కుమారుడు అబ్బిన సునీల్ కుమార్ కోడలు మనోరమ , తరపున ఒక రూముకు అయ్యే ఖర్చు రూ.9,99,999/లు అబ్బిన దత్తాత్రేయ చెక్కు రూపములో శ్రీ స్వామి వారి దేవస్థానం అసిస్టెంట్ కమీషనరు మరియు కార్యనిర్వహణాధికారిణి వారి చేతుల మీదుగా శ్రీ స్వామి వారికి అందజేసినారు.



## ఏలేశ్వరం రూరల్ టీ డి పి

## వర్చువల్ క్లస్టర్ మహానాడు ప్రారంభం

**ఏలేశ్వరం (మనసులో మాట) మే 27**

కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం ఏలేశ్వరం పట్టణం లో ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ సూచనలతో ఎన్. కన్వెన్షన్ హాల్లో హైబ్రిడ్ మహానాడు వర్చువల్ క్లస్టర్ సమావేశాలు బుధవారం ఘనంగా ప్రారంభించారు. ఏలేశ్వరం రూరల్ మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు జ్యోతుల పెదబాబు ఏలేశ్వరం మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడు క్లస్టర్ 1 ఇంచార్జి గొల్లపల్లి నరసింహ మూర్తి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లా టీడీపీ అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమం ప్రారంభానికి ముందు పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం తెలుగు దేశం పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు, దివంగత వరుపుల రాజా చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. తదుపరి మహానాడు ప్రత్యక్ష ప్రసారాన్ని బూత్ కమిటీ కన్వీనర్లు, కోకన్వీనర్లు, తెలుగు దేశం పార్టీ అనుబంధ విభాగాల సభ్యులు, అభిమానులు కలిసి వీక్షించారు. ఈ సందర్భంగా జ్యోతుల నవీన్ కుమార్ మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాలకు అండగా నిలవాలనే సంకల్పంతో కూడు, గూడు, గుడ్డ నినాదంతో అన్న నందమూరి తారక రామారావు తెలుగు దేశం పార్టీని స్థాపించారని గుర్తు చేశారు. అదే ఆశయాలను కొనసాగిస్తూ పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు సమర్థవంతంగా పార్టీని ముందుకు నడిపిస్తున్నారని తెలిపారు. యువనేత నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రతో పార్టీకి నూతన ఉత్సాహం వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ 2 ఇంచార్జి ధనేకుల భద్రరావు, కో కన్వీనర్లు బస్సా మహాలక్ష్మి ప్రసాద్, కోరుకొండ నూకరాజు, మండల తెలుగు యువత పెంటకోట శ్రీధర్, నాయకులు సూతి బూరయ్య, పసల సూరిబాబు, చిక్కాల లక్ష్మణరావు, బుద్ద సూర్య ప్రకాష్, బుద్ద ఈశ్వరరావు, సూతి వీర ప్రభాకర్, మైరాల కనకారావు, జిగటాపు సూరిబాబు, అరక రాజు, నూకతాటి ఈశ్వరుడు పాల్గొన్నారు.



## బక్రీద్ పర్వదిన శుభాకాంక్షలు

- **జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి**

**రాజమహేంద్రవరం (మనసులో మాట), మే 27:**

పవిత్రమైన బక్రీద్ పండుగ సందర్భంగా జిల్లా ప్రజలందరికీ, ముఖ్యంగా ముస్లిం సోదర సోదరీమణులకు జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి బుధవారం ఒక ప్రకటనలో హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. త్యాగం, భక్తి, సేవా భావానికి ప్రతీకగా నిలిచే బక్రీద్ పండుగ సమాజంలో సౌభ్రాతృత్వం, పరస్పర గౌరవం, మానవతా విలువలను మరింత బలోపేతం చేస్తుందని కలెక్టర్ అన్నారు. ఈ పవిత్ర పండుగ ప్రతి కుటుంబంలో ఆనందం, ఐక్యత, శాంతి, సౌభాగ్యాలను నింపాలని ఆకాంక్షించారు. మత సామరస్యాన్ని పరిరక్షిస్తూ, అన్ని వర్గాల ప్రజలు పరస్పర ప్రేమాభిమానాలతో పండుగను సంతోషంగా జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు. జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణకు సంబంధిత శాఖలు అవసరమైన చర్యలు చేపట్టినట్లు తెలిపారు. జిల్లా ప్రజలందరికీ బక్రీద్ పండుగ శుభాలు కలగాలని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి ఆకాంక్షించారు.



## జూన్ 3 నుంచి 7 వరకూ శతమానం భవతి మహా యజ్ఞం

- **శ్రీ నిత్య విద్యానంద భారతి స్వామి వెల్లడి**

**రాజమహేంద్రవరం (మనసులో మాట), మే 27:**

వచ్చే నెల (జూన్) 3 నుంచి 7వ తేదీ వరకు ఐదు రోజుల పాటు మహాకాళేశ్వర ఆలయం దగ్గర శత మానం భవతి మహా యజ్ఞం నిర్వహిస్తున్నట్లు శ్రీ శ్రీ శ్రీ నిత్య విద్యానంద భారతి స్వామి చెప్పారు. స్థానిక తిలక్ రోడ్డులోని ఆదిపరాశక్తి క్షేత్ర పీఠములో బుధవారం ఉదయం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం అందరి ఇళ్లల్లో ఏవో ఇబ్బందులు ఉంటున్నాయని అవి తొలిగిపోయి, ప్రతి ఇల్లు ఆనందంతో ఉండాలని, అందరూ ఆయురారోగ్య ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని, కుటుంబ విలువలు వృద్ధి చెందాలని, భారతీయ సనాతన ధర్మం పరిఢవిల్లాలని కాంక్షిస్తూ ఈ యజ్ఞం చేస్తున్నట్లు వివరించారు. ఇందు కోసం 108 గ్రామాల్లో పర్యటించి, 108 గ్రామ దేవతలను దర్శించి గ్రామానికి 10మంది షష్ఠిపూర్తి దంపతులను ఎంపిక చేశామని ఆయన తెలిపారు. మొత్తం 1100మంది దంపతులకు షష్ఠి పూర్తి మహోత్సవం నిర్వహిస్తామని, అలాగే సదరు దంపతులతో శివపార్వతుల కల్యాణం జరిపిస్తామని శ్రీ శ్రీ శ్రీ నిత్య విద్యానంద భారతి స్వామి చెప్పారు. ప్రతి రోజూ ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు కార్యక్రమాలు పూర్తయ్యాక విందు ఉంటుందని, అలాగే సాయంత్రం 5 గంటల నుండి 7 గంటల వరకు కార్యక్రమాలు ఉంటాయని, అనంతరం ప్రసాద వితరణ ఉంటుందని తెలిపారు. కార్యక్రమాల్లో భాగంగా 2500 మంది మాతృమూర్తులతో లలితా సహస్ర నామం, విష్ణు సహస్రనామం, హనుమాన్ చాలీసా, మణిద్వీప వర్ణన పారాయణాలు ఉంటాయని ఆయన వివరించారు. సనాతన ధర్మంలో గొప్పతనం, గ్రామ దేవతల విశిష్టత వివరిస్తూ, గ్రామాల్లో చైతన్యం నింపే కార్యక్రమాలు చేస్తున్నామని శ్రీ శ్రీ శ్రీ నిత్య విద్యానంద భారతి స్వామి తెలిపారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ విజయానికి కృషి చేయాలి

**తాడేపల్లిగూడెం (మనసులో మాట) మే 27 :**

స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ పిలుపునిచ్చింది, కూటమి అభ్యర్థుల విజయంలో పార్టీ శ్రేణులు శ్రమించి పని చేయాలని టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జ్ వలవల బాబ్జీ కోరారు. బుధవారం తాడేపల్లిగూడెం నియోజకవర్గంలోని తాడేపల్లిగూడెం టౌన్, పెంటపాడు, తాడేపల్లిగూడెం మండలాల్లోని 11 క్లస్టర్ల పరిధిలో జరిగిన డిజిటల్ మహానాడు కార్యక్రమానికి ఆయన హాజరై ప్రసంగించారు. యుగపురుషుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. ఆయన రాష్ట్రంలో పుట్టడం మన అదృష్టమని పేర్కొన్నారు. సినీ నటుడుగా ఉన్నత శిఖరాలను అధిరోహించారన్నారు. తెలుగుదేశం పార్టీ స్థాపించి 9 నెలల కాలంలోనే పార్టీని అధికారంలోకి తీసుకొచ్చిన ఘనత ఎన్టీఆర్ కే దక్కుతుందన్నారు. 50 రూపాయలకే హార్స్ పవర్ విద్యుత్ అందించిన ఘనత ఎన్టీఆర్ కే దక్కుతుందన్నారు. కిలో రెండు రూపాయలకే బియ్యం అందించారని గుర్తు చేశారు. పటేల్ పట్వారి వ్యవస్థకు చరమగీతం పాడారన్నారు. మహిళలకు ఆస్తిలో హక్కు కల్పించారన్నారు. బడుగు, బలహీన వర్గాలకు తెలుగుదేశం పార్టీలో స్థానం కల్పించినట్లు తెలిపారు. ఆయా వర్గాల్లోని ఎంతోమంది ప్రజా ప్రతినిధులుగా కొనసాగుతున్నట్లు గుర్తు చేశారు.





అన్న ఎన్టీఆర్ ప్రవేశపెట్టిన కార్యక్రమాలను నేటికీ అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఆయన తదనంతరం దేశంలో అత్యంత విశ్వసనీయత, సమర్థత కలిగిన ఏకైక ముఖ్యమంత్రి చంద్రబాబు అని కొనియాడారు. పార్టీని, ప్రభుత్వాన్ని సమన్వయంతో ముందుకు తీసుకెళుతున్న నాయకుడు చంద్రబాబు అని పేర్కొన్నారు. ప్రజల అభిప్రాయం మేరకు పాలసీలను అమలు చేస్తున్నట్లు తెలిపారు.

ప్రభుత్వ పాలనలో మార్పు తీసుకొచ్చి రైతాంగానికి 48 గంటల్లోనే ధాన్యం సొమ్ములు అందిస్తున్నట్లు తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా మన రాష్ట్రంలోని రూ.15 వేల వరకు పింఛన్ అందిస్తున్న ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు. తెలంగాణ, హర్యానాలోనే రూ.2వేలు పైబడి అందిస్తున్నట్లు తెలిపారు. చంద్రబాబు నాయకత్వంలో పనిచేయడం గర్వకారణం అన్నారు.

యర్రా నారాయణస్వామి తర్వాత టీడీపీ నుంచి ఎమ్మెల్యే లేరని ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీ ఆదేశాలను శిరసా వహిస్తున్నట్లు తెలిపారు. 2024లో టికెట్ ఇవ్వకపోయినా కార్యకర్తలు, అభిమానులు సంఘటితంగా పనిచేసే స్థానిక ఎమ్మెల్యేను గెలిపించుకోవడం జరిగిందన్నారు. భవిష్యత్తులో పార్టీ ఆదేశాలను శిరసా వహిస్తామన్నారు. పట్టణ పార్టీ అధ్యక్షుడు పట్నాల రాంపండు, మండల పార్టీ అధ్యక్షుడు పరిమి రవికుమార్, పెంటపాడు మండల అధ్యక్షుడు కిలపర్తి వెంకటరావు, క్లస్టర్ ఇన్చార్జిలు మద్దిపాటి సత్యనారాయణ, వట్టూరి రాంబాబు, శనగన శ్రీనివాస్, మిద్దే కనకారావు, గారపాటి భాస్కరరావు, గంధం సతీష్, ఎరుబండి సతీష్, దాట్ల జగన్నాథరాజు, సబ్బినీసు కృష్ణమోహన్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 31న అధిక జ్యేష్ఠ పౌర్ణమి

**రాజమహేంద్రవరం (మనసులో మాట), మే 27:**



అధిక జ్యేష్ఠ మాసము (పురుషోత్తమ మాసము అత్యంత పుణ్య కాలము) ఆరాధనలు విశేషంగా ఈ నెల 31న నిర్వహిస్తున్నట్లు వదలి కుమార్ శర్మ తెలిపారు. అందరికీ అందుబాటులో ఉండే కోలమూరులోని శ్రీ పద్మాక్షి నగర్, హెచ్.పీ పెట్రోల్ బంకు దగ్గర ఉన్న యాగశాల వద్ద ప్రతీ పౌర్ణమికి సకల విఘ్నములు నివృత్తికి లక్ష్మీ గణపతి, జాతక రీత్యా, గోచార రీత్యా, గ్రహ శాంతికి నవ గ్రహ, దారిద్ర్య నివృత్తికి, శ్రీ మహాలక్ష్మి కమలాలయ హోమము, సర్వారిష్ఠ నివృత్తికి శ్రీ చండీ హోమము, ఐశ్వర్య ప్రాప్తికి చంద్రమౌళీశ్వరుడికి మహన్యాస పూర్వక ఏకవార రుద్రాభిషేకము జరుగుతాయన్నారు. అనంతరం పూర్ణాహుతి, అన్నప్రసాద వితరణ ఉంటుందన్నారు. వ్యాపార, ఉద్యోగ, గృహ అశాంతి తొలగును. సామూహిక లలితా సహస్ర పారాయణ, కనకధారా స్తోత్ర పారాయణ జరుగుతాయన్నారు. అధిక జ్యేష్ఠ మాసము శ్రీ మహాలక్ష్మి సహిత చండీహోమము ఉదయం 8 గంటలకు సంకల్పము, కలశస్థాపన, మండపారాధన, మహాన్యాస పారాయణ అభిషేకము, అగ్ని ప్రతిష్ఠాపన, లక్ష్మీగణపతి హోమము, నవగ్రహ హోమము, చండి హోమము జరుగుతుందని, ఉదయం 11 గంటలకు పూర్ణాహుతి, తీర్థ ప్రసాదాల వితరణ అనంతరం ప్రసాద వితరణ జరుగుతుందన్నారు.

## మల్లిశాల 4వ క్లస్టర్ లో డిజిటల్ మహానాడు ఘనంగా నిర్వహణ

- **ముఖ్యఅతిథిగా జిల్లా టిడిపి అధ్యక్షుడు జ్యోతుల నవీన్ హాజరు**

**జగ్గంపేట,(మనసులో మాట) మే 27:**

జగ్గంపేట మండలం మల్లిశాల 4వ క్లస్టర్ డిజిటల్ మహానాడు 2026 వేడుకలు మంగళవారం రాజపూడి చెల్లా నాగేశ్వరరావు ఫంక్షన్ హాల్లో అత్యంత వైభవంగా జరిగాయి. క్లస్టర్ ఇంచార్జ్ పైడిపాల సూరిబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షుడు జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. తొలుత జ్యోతుల నవీన్ టిడిపి వ్యవస్థాపక అధ్యక్షుడు నందమూరి తారకరామారావు విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కేంద్ర పార్టీ కార్యాలయం నుంచి ఎల్ఈడి స్క్రీన్ ద్వారా ప్రత్యక్ష ప్రసారమైన చంద్రబాబు ప్రసంగాన్ని నాయకులు, కార్యకర్తలతో కలిసి వీక్షించారు. ఈ సందర్భంగా జ్యోతుల నవీన్ మాట్లాడుతూ "మహానాడు అంటే తెలుగుదేశం పార్టీకి పండుగ. కార్యకర్తల శక్తిని ప్రపంచానికి చాటే వేదిక ఇది. డిజిటల్ మహానాడు ద్వారా ప్రతి గ్రామంలోని కార్యకర్తను నేరుగా అధినేతతో అనుసంధానం చేస్తున్నాం. ఎన్టీఆర్ ఆశయ సాధనకు, చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్ర పునర్నిర్మాణానికి ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలి. వర్కింగ్ ప్రెసిడెంట్ యువనేత నారా లోకేష్ ఆధ్వర్యంలో రాబోయే రోజుల్లో టిడిపి గెలుపు చారిత్రాత్మకం గా ముందుకు సాగేలా ఈ డిజిటల్ మహానాడు బాటలు వేసింది అని పిలుపునిచ్చారు. పార్టీ బలోపేతానికి క్లస్టర్ వ్యవస్థ కీలకమని, ప్రతి ఇంటికి టిడిపి సిద్ధాంతాలను తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి రేఖా



బుల్లి రాజు, రాజపూడి సొసైటీ చైర్మన్ ఉప్పలపాటి బుల్లెబ్బు, కో క్లస్టర్ ఇంచార్జ్ కొల్లు రామకృష్ణ, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి సర్వసిద్ధి లక్ష్మణరావు యూనిట్ ఇన్చార్జులు వెలిశెట్టి శ్రీనివాసరావు, కేసినిడి శ్రీనివాసరావు, ముంద్రు ఎర్రబాబు, గల్లా శ్రీను, చల్లా రాము, కమ్మిల వెంకన్నకాపు, పొట్టు కృష్ణ, పొట్టు రాముడు, వల్లెపు అన్నవరం, దాసరి త్రిమూర్తులు పాల్గొన్నారు. మల్లిశాల, వెంగయ్యమ్మపురం, రాజపూడి, కృష్ణాపురం, గోవిందపురం, మన్యంవారిపాలెం, సీతారామపురం, జె.కొత్తూరు గ్రామాల నుంచి టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై డిజిటల్ మహానాడును విజయవంతం చేశారు. క్లస్టర్ ఇంచార్జ్ పైడిపాల సూరిబాబు ఆధ్వర్యంలో ఏర్పాట్లు ఘనంగా జరిగాయి.



# ప్రభుత్వ అనుమతుల తోనే ప్రార్థనా మందిర నిర్మాణం

- **పాస్టర్ దడాల విలియమ్స్**

**కాకినాడ (మనసులో మాట) మే 27**

కాకినాడ లోని రమణయ్య పేట ప్రార్థనా మందిర నిర్మాణం అక్రమ నిర్మాణం అంటూ జరుగుతున్న ప్రచారం అసత్యమని కోర్టు పర్యవేక్షణలో ఉన్న అంశంపై అనవసర ఆందోళనలు సరికాదని పాస్టర్ దడాల విలియమ్స్ అన్నారు. మత విద్వేషాలు రెచ్చగొట్టే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన బుధవారం డిమాండ్ చేశారు. ఈ విషయం పై కాకినాడ పట్టణం లో ఉన్న వివిధ క్రైస్తవ, దళిత సంఘాల ప్రతినిధులు మద్దతు పలికారని ఆయన చెప్పారు. రమనయ్యపేట ప్రాంతం లోని ప్రార్థనా మందిర నిర్మాణం పై వస్తున్న ఆరోపణలను తాను తీవ్రంగా ఖండిస్తున్నానని పాస్టర్ దడాల విలియమ్స్ తెలిపారు. ఇటీవల కొన్ని వార్తా పత్రికల్లో వచ్చిన కథనాలు పూర్తిగా అసత్య ప్రచారమని ఆయన చెప్పారు .రమనయ్యపేట లో ప్రార్థనా మందిరం 1998 సంవత్సరం లోనే నిర్మించ బడిందని, అప్పట్లో ఆ ప్రాంతంలో ఎటువంటి నివాస గృహాలు కూడా



లేవని వివరించారు. ప్రస్తుతం ఉన్న పాత భవనాన్ని తొలగించి, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నూతన నిర్మాణం చేపట్టామని తెలిపారు.ఇది అక్రమ కట్టడం కాదన్నారు. ప్రభుత్వం ఇచ్చిన అనుమతులు, ఆధార పత్రాల ప్రకారమే నిర్మాణం చేపట్టాం అన్నారు. అన్ని ప్రభుత్వ నిబంధనలు పాటించాం అని పాస్టర్ దడాల విలియమ్స్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు. అక్రమ నిర్మాణం అంటూ కొందరు చేస్తున్న ప్రచారం పూర్తిగా అవాస్తవమని తెలిపారు .ప్రస్తుతం ఈ వ్యవహారం గౌరవ హైకోర్టు పరిధిలో ఉండటంతో పాటు కాకినాడ జిల్లా కలెక్టర్ పర్యవేక్షణలో కొనసాగు తోందని తెలిపారు. అయినప్పటికీ కొందరు వ్యక్తులు ప్రాంతానికి సంబంధంలేని సంస్థలను తీసుకువచ్చి ప్రార్థనా మందిరం వద్ద ధర్నాలు నిర్వహిస్తూ మత విద్వేషాలు రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఇటువంటి చర్యలు కోర్టు ధిక్కరణ కిందకు వస్తాయని, సంబంధిత వ్యక్తులపై కంటెంట్ ఆఫ్ కోర్టు కేసు క్రింద కు వస్తుందని ఈ విదంగా కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని, పోలీసు శాఖను ఆయన కోరారు. సమాజంలో మత సామరస్యాన్ని దెబ్బతీసే చర్యలను ప్రభుత్వం ఉపేక్షించ కూడదని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పీ.ఎం హెడ్రి,డేవిడ్ శామ్యూల్, పండు అశోక్ కుమార్,సాధన రాజాజీ, బంగా సతీష్ కుమార్, పాస్టర్ చార్లెస్, కాకినాడ పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షుడు తదితరులు పాల్గొని సంఘీభావం తెలిపారు.



## జాతీయ రహదారుల వెంబడి ఉన్న విద్యుత్తు వైర్లు ఎత్తు పెంచాలి

**అమలాపురం (మనసులోమాట) మే 27:**

డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో 216 జాతీయ రహదారి వెంబడి పాసర్లపూడి, శివకోడుల వద్ద ఆరు మీటర్ల ఎత్తులో ఉన్న విద్యుత్ వైర్లను 12 మీటర్లు ఎత్తుకు పెంచేం దుకు ఏపీ ట్రాన్స్ఫర్ట్ ఇంజనీర్లు యుద్ధ ప్రాతిప దికన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ నందు జాతీయ రహదారుల ఇంజనీర్లు ఆర్డీవో ట్రాన్స్కో ఇంజనీరులు తదితరులతో రహదారి వెంబడి ఉన్న విద్యుత్ టవర్ల ఎత్తు పెంచడంపై సమీక్షించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ జూన్ 25 వ తేదీ నాటికి చించినాడా బ్రిడ్జి పనులు పూర్తిచేసి జూన్ 26వ తేదీన ప్రారంభించడం జరుగుతుందని ఈ లోగా విద్యుత్ వైర్లు ఎత్తు పెంచే ప్రక్రియను యుద్ధ ప్రాతిపదికన చేపట్టి పూర్తి చేయాలని ఆదేశిం చారు. 216 జాతీయ రహదారి వెంబడి సుమారు 8 ట్రాన్స్కో టవర్లు ఎత్తు పెంచాల్సి ఉందని ఆయన వెల్లడించారు. ఈ ప్రక్రియ ను వేగవంతం చేసి రహ దారి వెంబడి రాకపోకల కు తగు చర్యలు తీసుకోవాలన్నా రు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ వైఖోమ్ నిధియాదేవి ఆర్డిఓ జి మమ్మీ, ఆర్ అండ్ బి జాతీయ రహదారుల డివిజనల్ ఇంజనీర్ నిక్కీ ట్రాన్స్కో ఈ ఈ శ్రీనివాస రావు ఎన్ హెచ్ ఏ ఈ వెంక టర మణ తదితరులు పాల్గొన్నారు.

## జూన్ నుండిప్రత్యేక సమగ్ర సవరణ 2026 కార్యక్రమం ప్రారంభం

**అమలాపురం (మనసులోమాట) మే 27:**

కోనసీమ జిల్లాలో జూన్ నుంచి ప్రత్యేక సమగ్ర సవరణ ప్రారంభం (2026) కానున్నదని జిల్లా రెవెన్యూ అధికారి వి సుబ్బారావు అన్నారు. బుధవారం స్థాని కలెక్టరేట్ నందు గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతిని ధులతో ప్రత్యేక సమగ్ర సవరణ (2026) ప్రక్రియకు సహాయ సహకారాలు అందించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల ముఖ్య అధికారి జూన్ 1 నుంచి స్పెషల్ ఇంటెన్సీ రివిజన్ ప్రక్రియకు షెడ్యూల్ విడుదల చేయడం జరిగిందన్నారు. ఓటరు జాబితాల స్వచ్ఛీ కరణ లక్ష్యంగా జూన్ నుండి జిల్లాలో చేపట్టను న్న స్పెషల్ ఇంటెన్సీవ్ రివిజన్ 2026 ప్రక్రియను పటిష్టంగా పారదర్శకంగా నిర్వహించడంలో రాజకీయ పార్టీలు తమవంతు సహాయ సహకారలను అందించాలన్నారు. ఈ కార్యక్రమం క్రింద యునీక్ ఎన్యూమరేషన్ ఫారమ్స్ ద్వారా ప్రస్తుతం నమోదై ఉన్న ఓటర్ల వివరాలను ఎఐఆర్2002 డేటాలోని వారి, లేదా వారి బంధువు ల వివరాల తో మేచింగ్/లింకింగ్ నిర్వహించడం జరుగుతుందని, దాని ఆధారంగా అర్హులను, అనర్హులను నిర్ధారించి ఓటరు జాబితాలను సవరించడం జరుగుతుందని తెలిపారు. ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియపై రాజకీయ పార్టీల ప్రతినిధుల సందేహాలను ఈ సందర్భంగా జిల్లా రెవిన్యూ అధికారి సుబ్బారావు నివృత్తి చేసారు. జిల్లాలో 2026, మే 19 నాటికి 15,31,161 మంది ఓటర్లగా నమోదు అయ్యారన్నారు. వీరిలో పురుషులు7,58,9 84, స్త్రీలు 7,72,156 మంది ఉన్నారని ప్రస్తుతం 7 అసెంబ్లీ నియోజకవర్గాల్లో నియోజకవర్గాల్లో 1644 పోలింగ్ కేంద్రాలు ఉండగా రేషనలైజేషన్ అనంతరం వీటి సంఖ్య 1752 కు పెంచేందుకు ప్రతిపాదించడం జరిగిందన్నారు. 8 కేంద్రాలకు లోకేషన్ మార్పులు ప్రతిపాదించామని ఆయన వివరించారు. ఎన్నికల కమీషన్ సూచనల కనుగుణంగా అన్ని పోలింగ్ కేంద్రాల పరిధిలో తమ బూత్ లెవెల్ ఏజెంట్లను నియ మించాలని డీఆర్వో రాజకీయ పార్టీల ప్రతినిధులను కోరారు. ఈ కార్యక్రమంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు (ఇండియన్ నేషనల్ కాంగ్రెస్) వడ్డీ నాగేశ్వ రరావు బిజెపి తరపున దూరి రాజేష్ వైయస్సా ర్సీపీ తరపున ఎస్ హరి నాధరావు , ఎం నాగేంద్ర టీ ప్రసాద్ ఎలక్షన్ సూపరింటెండెంట్ నాగలక్ష్మమ్మ ఉప తాహసిల్దార్ శివరాజ్ ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.





## ప్రభుత్వ పాఠశాలలపై ప్రజా స్పందన బాగుంది..

- **డీఈఓ వాసుదేవరావు**
- **37 వ వార్డులో 'బడి పిలుస్తోంది కార్యక్రమం**

**రాజమహేంద్రవరం (మనసులో మాట), మే 27:**

ఈ విద్యా సంవత్సరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలల పదవ తరగతి ఫలితాలు ప్రజల్లో ప్రభుత్వ పాఠశాలల పట్ల ఆలోచనను మార్చాయని.. జిల్లా విద్యా శాఖ అధికారి కంది వాసుదేవరావు అన్నారు. స్థానిక 37 వ వార్డులో బడి పిలుస్తోంది కార్యక్రమ ర్యాలీలో ఆయన పాల్గొన్నారు. గత నాలుగు వారాలు గా నిర్వహిస్తున్న "బడి పిలుస్తోంది" కార్యక్రమానికి మంచి స్పందన లభిస్తోందన్నారు. వార్డు ప్రజలతో మాట్లాడారు. ఇప్పటి వరకు కంటిపూడి రామారావు ఉన్నత పాఠశాలలో 32 అడ్మిషన్లు జరగడం సంతోషదాయకం అన్నారు. పాఠశాలలు తెరిచిన వెంటనే 'తల్లికి వందనం' పథక సొమ్ము తల్లుల ఖాతాలో జమ అవుతుందని, తల్లులంతా తమ బ్యాంకు ఖాతాలను అప్డేట్ చేసుకుని ఉండాలని,. సంబంధిత ఖాతా కి ఇవ్వబడిన మొబైల్ నెంబర్ కూడా పనిచేసే స్థితిలో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో అర్బన్ ఎంఈఓ ఎంవిఎం సుబ్రహ్మణ్యం, ఎంఈఓ 2 రమా రజని, వార్డు ఇన్ చార్జ్ లోకేష్, ప్రధానోపాధ్యాయులు వైవీ రామారావు, డేవిడ్ లివింగ్ స్టన్, పీ రాంబాబు, టీ సుజాత, సీఆర్ఎంటీ లు జయంతి శాస్త్రి, జే శ్రీనివాసరావు, పబ్బినీడి ప్రసాద్ రావు, ఇందిర, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.





## కొత్తపేట నియోజకవర్గంలో పసుపు పండగగా డిజిటల్ మహానాడు

- **వర్చువల్ గా వీక్షించిన వీక్షించిన టిడిపి నాయకులు**

**కొత్తపేట( మనసులో మాట) మే 27**

పసుపు పండుగగా మహానాడు ను టిడిపి కొత్తపేట నియోజకవర్గం లో కొత్తపేట,ఆత్రేయపురం, రావులపాలెం, ఆలమూరు, మండలాల్లోని వైభవంగా నిర్వహించారు. కొత్తపేట కాపుల కళ్యాణ మండపంలో జరిగిన మహానాడు కార్యక్రమంలో కొత్తపేట ఎమ్మెల్యే బండారు, అబ్జర్వర్ కన్నబాబు, పాల్గొని ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు, వర్కింగ్ ప్రెసిడెంట్ లోకేష్, ఆధ్వర్యంలో టిడిపి అభివృద్ధికి నిరంతరం కృషిచేస్తున్నామని తెలిపారు. టిడిపి ప్రతిష్టాత్మంగా నిర్వహిస్తున్న మహానాడు కార్యక్రమం నియోజవర్గంలోని 10 కక్లస్టర్లు విజయవంతంగా నిర్వహిస్తున్నట్లు, డిజిటల్ విధానం ద్వారా సమయం, ఇంధనం ఆదా అవుతాయని, రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమం,అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల వద్దకు చేర్చడమే మహానాడు ఉద్దేశమని, ప్రజా సమస్యలు పరిష్కారం నికి పార్టీ బలోపేతానికి కృషిచేయాలని అన్నారు. నియోజవర్గంలోని 10 క్లస్టర్లు నిర్వహించిన మహానాడు, కార్యక్రమానిలో అనపర్తి టిడిపి ఇంచార్జ్ ఆకుల రామకృష్ణ, టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడు ముత్యాల బాబ్జి, చింతం కృష్ణ, ధర్నాల రామకృష్ణ, కంఠం శెట్టి శ్రీనివాసరావు,అధిక సంఖ్యలో మహిళలు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.



## రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ ను కలిసిన ఎంపీ హరీష్ బాలయోగి

**అమలాపురం( మనసులోమాట) మే27:**

కోటిపల్లి-నరసాపురం రైల్వే ప్రాజెక్టుపై న్యూఢిల్లీలో కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ ను అమలాపురం ఎంపీ గంటి హరీష్ బాలయోగి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎంపి హరీష్ బాలయోగి మాట్లాడుతూ కోనసీమ ప్రజల చిరకాల కోరిక ఈ రైల్వే ప్రాజెక్టు అని గత వైఎస్సార్సిపి ఐదేళ్ళపాటు పట్టించుకోలేదని ప్రస్తుత కూటమి ప్రభుత్వం లో ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు హయాములో ఈ రైల్వే ప్రాజెక్టు పూర్తి చేయడానికి కృషి జరుఉతోందని దీనికి మీ సహకారం పూర్తి గా కావాలని ఎంపి కోరారు. కోనసీమ ప్రజలు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న ఈ ప్రాజెక్టును త్వరితగతిన పూర్తిచేయాల్సిన ఆవశ్యకతను, ప్రాముఖ్యతను మంత్రికి వివరించారన్నారు.ఈరోజు జరిగిన చర్చలు, ఎంతోకాలంగా పెండింగ్లో ఉన్న ఈ ప్రాజెక్టుకు ఊతాన్ని ఇచ్చేవిధంగా ఉన్నాయని, సంవత్సరాల జాప్యం, అనిశ్చితి తర్వాత, కోటిపల్లి-నరసాపురం రైల్వే ప్రాజెక్టు చక్రాలు పరిగెత్తనున్నాయని ఎంపీ హరీష్ బాలయోగి తెలిపారు.

## కందుకూరికి ఎంఈఓ ఘన నివాళి

**రాజమహేంద్రవరం (మనసులో మాట), మే 27:**

గొప్ప సంఘ సంస్కర్త, తెలుగు జాతి గర్వించదగ్గ మహోన్నత వ్యక్తి, బహుముఖ ప్రజ్ఞాశాలి, తెలుగు జాతికి నవయుగ వైతాళికుడు, తన జీవితం, సంపద సర్వస్వం సమాజం కోసం త్యాగం చేసిన మహనీయుడు కందుకూరి వీరేశలింగం పంతులు అని అర్బన్ ఎంఈఓ ఎంవీఎం సుబ్రహ్మణ్యం అన్నారు. బుధవారం కందుకూరి వీరేశలింగం వర్ధంతి సందర్భంగా.. వీరేశలింగం సమాధులను సందర్శించి పుష్పాంజలి ఘటించారు. ఆ మహనీయుడు స్థాపించిన విద్యా సంస్థలో ప్రధానోపాధ్యాయునిగా పనిచేసే భాగ్యం కలిగిందన్నారు. చిరిగిన చొక్కా అయినా తొడుక్కో ఒక మంచి పుస్తకం కొనుక్కో.. అన్న కందుకూరి మాటలు నేటి యువత పాటిస్తూ.. ఉత్తమ విలువలతో కూడిన జ్ఞానాన్ని సంపాదించాలని, అదే వారికి ఘన నివాళి అన్నారు.



# ఘనంగా వర్చువల్ మహానాడు 2026

**చింతలపూడి( మనసులో మాట) మే 27:**



ఏలూరు జిల్లా లింగపాలెం మండలం ధర్మాజీగూడెం గ్రామంలోని ప్రసాద్ కళ్యాణమండపంలో వర్చువల్ మహానాడు 2026 పండుగ వేడుకలు మండల టిడిపి అధ్యక్షుడు గరిమెళ్ల.చలపతిరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా చింతలపూడి ఎమ్మెల్యే సొంగా. రోషన్ కుమార్, పార్టీ పరిశీలకులు రావి. వెంకటేశ్వర రావు హాజరయ్యారు. ఎమ్మెల్యే రోషన్ కుమార్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి, అప్పటి కాంగ్రెస్ ఢిల్లీ పెత్తందార్ల కు వ్యతిరేకంగా, తెలుగువాడి ఆత్మగౌరవం ప్రపంచానికి చాటి చెప్పటానికి అన్న ఎన్టీఆర్ టిడిపి స్థాపించారని అన్నారు. పార్టీ స్థాపించిన నాటి నుండి నేటి వరకు పేదవాడి అభివృద్ధికి సంక్షేమానికి కట్టుబడి మన పార్టీ పనిచేస్తుందని అన్నారు. రాజధాని లేని మన రాష్ట్రానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముందుచూపుతో రాజధానిగా అమరావతిని అభివృద్ధి చేస్తున్నారని అన్నారు. రాజధాని ప్రాంతంలో అనేక ఐటి కంపెనీలను తీసుకురావడం జరిగిందని, రాబోయే తరాలలో చదువుకున్న విద్యార్థులకు మెరుగైన ఐటి ఉద్యోగాలు పుష్కలంగా లభిస్తాయని తెలిపారు. పోలవరం నిర్మాణం పరుగులు పెట్టిస్తూ త్వరలోనే ప్రాజెక్ట్ నిర్మాణం పూర్తి చేయటానికి చంద్రబాబు కంకణం కట్టుకున్నారని తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఘంటా.మురళి, సొసైటీ చైర్మన్ నిమ్మగడ్డ సుధాకర్ రావు, నీటి సంఘం అధ్యక్షులు మోరంపూడి. ప్రసాద్, మాజీ జెడ్పిటిసి గుత్త. సత్య సాయి వరప్రసాద్, నందిగం. బాబి, గారపాటి.బుజ్జయ్య, తాతిన రాధాకృష్ణ, గారపాటి. సాయి తదితరులు పాల్గొన్నారు.



## షెడ్యూల్ కులాల సంక్షేమ సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్నిక ఏకగ్రీవం

**రాజోలు మే 27, మనసులోమాట:**

ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్ కులాల సంక్షేమ సంఘం (S/16), డాక్టర్.బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రెండవ కార్యవర్గ సమావేశం, అమలాపురం కేంద్రం గా బుధవారం జరిగింది.

ఈ కార్యవర్గ సమావేశంలో నూతన కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. రాజోలు మండల శాఖ సభ్యులు బత్తుల రమేష్ బాబు జిల్లా ప్రధాన కార్యదర్శి గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి గా ఎన్నిక కాబడిన బత్తుల రమేష్ బాబుని రాజోలు మండల శాఖ అభినందించారు.



## హౌసింగ్ రుణాలపై సమీక్షించిన డి ఈఈ శ్రీనివాస్



**అయినవిల్లి (మనసులో మాట) మే 27**

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆగస్టు 15 కి రెండు లక్షల ఇల్లు నిర్మాణాలు చేపట్టి లబ్ధిదారుల చేత గృహప్రవేశాలు చేయించే నేపథ్యంలో మండలాల వారీగా నియోజకవర్గంలో గృహాలు నిర్మాణాలకు అర్హులైన లబ్ధిదారుల యొక్క స్థితిగతులపై హౌసింగ్ డిఈఈ డి శ్రీనివాస్ సమీక్షించారు. బుధవారం అయినవిల్లి మండలం హౌసింగ్ బోర్డ్ కార్యాలయంలో ఏఈ,వర్క్ ఇన్స్పెక్టర్ లతో మండలంలో ఉన్న లబ్ధిదారులు హౌసింగ్ రుణాలకు ఎంతమంది అర్హులు వాటి వివరాలు పై రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా డి ఈ శ్రీనివాస్ మాట్లాడుతూ ఆగస్టు 15 కల్లా మండలంలో ఉన్న టార్గెట్లు ప్రకారం లబ్ధిదారులకు రుణాలు మంజూరు అవుతాయని ఈ క్రమంలో వారి గృహాలు నిర్మించుకోవడానికి సాంకేతికపరమైన అడ్డంకులను తొలగించి లబ్ధిదారులకు గృహాలు నిర్మించేందుకు మార్గం సుకుమం చేయడానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ వర్క్ ఇన్స్పెక్టర్ సిబ్బంది పాల్గొన్నారు.

## టిడిపి పండుగ మహానాడు వేడుకల్లో యువనాయకుడు బండారు సంజీవ్



**కొత్తపేట మనసులో మాట మే 27**

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం, ఆలమూరు మండలలా పరిధిలోని చెముడులంక, పెద్దపల్లి, ఆత్రేయపురం క్లస్టర్ల లో నిర్వహించిన టీడీపీ 'మహానాడు' వేడుకల్లో కొత్తపేట యువ నాయకుడు బండారు సంజీవ్, అబ్బర్వర్ కన్నబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఆయన నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ..ఎన్టీఆర్ ఆశయాలు, చంద్రబాబు నాయుడు దార్శనికతతో రాష్ట్రాభివృద్ధే లక్ష్యంగా టీడీపీ ముందుకెళ్తోందని, పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ వేడుకల్లో ముదునూరి వెంకటరాజు, ముళ్ళపూడి భాస్కరరావు, కూసం పూడి రామకృష్ణంరాజు, పి ఎస్ రాజు, రమేష్ రాజు, నాగిరెడ్డి సత్యనారాయణ, ముదునూరి రాంబద్ర రాజు, స్థానిక పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కందుకూరికి కాంగ్రెస్ ఘన నివాళి

**రాజమహేంద్రవరం (మనసులో మాట), మే 27:**

సంఘ సంస్కర్త, మహనీయుడు కందుకూరి వీరేశలింగం పంతులు 107వ వర్ధంతి సందర్భంగా స్థానిక ఆనంద గార్డెన్స్‌లోని కందుకూరి వీరేశలింగం దంపతుల సమాజ మందిరంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నేత డాక్టర్ టీకే విశ్వేశ్వరరెడ్డి, రాజమహేంద్రవరం నగర కాంగ్రెస్ అధ్యక్షుడు బాలేపల్లి మురళీధర్ పాల్గొని కందుకూరి సమాధి వద్ద పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా బాలేపల్లి మురళీధర్ మాట్లాడుతూ కందుకూరి వీరేశలింగం సమాజంలో పేరుకుపోయిన మూఢ నమ్మకాలపై తన రచనల ద్వారా ప్రజల్లో చైతన్యం నింపారని అన్నారు. మహిళా విద్యాభివృద్ధికి విశేష కృషి చేసి, వితంతు పునర్వివాహాలకు శ్రీకారం చుట్టి సమాజ సంస్కరణలో కీలక పాత్ర పోషించారన్నారు. ఆయన ఆశయాలను నేటి తరాలు ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## ఆక్వా రైతుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ద్వారా
# చర్యలు చేపడతాం



**అమలాపురం( మనసులోమాట) మే27:**

ఆక్వా సాగులో రొయ్యల ధరల హెచ్చుతగ్గులను నివారించి, మార్కెట్ను క్రమబద్ధీకరించడం ద్వారా ఆక్వా రైతులకు గిట్టుబాటు ధర లభించేలా చూసేందుకు జిల్లా యంత్రాంగం అన్ని చర్యలు చేపడుతుందని జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ వెల్లడించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ నందు నిర్వహించిన ఆక్వారంగ రైతుల ప్రత్యేక సభలో రైతులు తమ ఆవేదనను, ఎదుర్కొంటున్న నష్టాలను కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్, జిల్లా జాయింట్ కలెక్టర్ వైఖోమ్ నిధిడియా దేవి దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దళారీల వ్యవస్థ, అంతర్జాతీయ మార్కెట్ హెచ్చుతగ్గుల నెపంతో వ్యాపారులు సిండికేట్గా మారి ధరలు తగ్గించడం వల్ల తాము తీవ్రంగా నష్టపోతున్నామని రైతులు సభ ద్వారా తమ ఆవేదనను విన్నవించారన్నారు . రైతుల విజ్ఞప్తులపై జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ సానుకూలంగా స్పందిస్తూ ధరల పర్యవేక్షణ కమిటీ



కి నివేదించి రొయ్యల ధరల హెచ్చుతగ్గులను నిరంతరం గమనించడానికి, క్రమబద్ధీకరించడానికి మత్స్యశాఖ, మార్కెటింగ్ శాఖ అధికారులతో కూడిన ఒక ప్రత్యేక పర్యవేక్షణ కొరకు చర్యలు చేపడతామన్నారు.

కనీస మద్దతు ధర వచ్చేలా ప్రభుత్వం నిర్ణయించిన కనీస మద్దతు ధరల ప్రకారమే కొనుగోళ్లు జరిగేలా చూస్తామని, నిబంధనలు ఉల్లంఘించే ప్రాసెసింగ్ ప్లాంట్లు, బయ్యర్లపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.దళారీ వ్యవస్థలు నియంత్రణ కొరకు చర్యలు గైకొనడం జరుగుతుందని ఆక్వా సాగులో క్వాలిటీ చెకింగ్ పేరుతో రైతులను మోసం చేసే దళారీ వ్యవస్థ పై నిఘా ఉంచుతామని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. జిల్లా ఆర్థిక వ్యవస్థలో ఆక్వారంగం కీలక పాత్ర పోషిస్తోందన్నారు. రొయ్యల మేత ఎగుమతులు అంశాలను ఒకే కంపెనీ నిర్వహించడంతో ఏకపక్షంగా వ్యవహరిస్తూ తక్కువ రేట్లు కోట్ చేసి ఆక్వా రైతులను నష్టపరుస్తున్న ట్లు రైతులు ఆవేదనను వెలిబుచ్చారన్నారు. పెట్టుబడి పెట్టి నష్టపోతున్న ఆక్వారైతును ఆదుకోవడం ప్రభుత్వ బాధ్యత అన్నారు. ధరల స్థిరీకరణ కోసం ఏపీ సడ మరియు ప్రభుత్వ ఉన్నతాధికారులతో మాట్లాడి శాశ్వత పరిష్కారం చూపిస్తామన్నారు. రైతులు అధైర్యపడొద్దనీ సమస్యలు పరిష్కరించి అండగా భరోసాగా నిలవడం జరుగుతుందన్నారు.

ఈ సభలో మత్స్యశాఖ జాయింట్ డైరెక్టర్ వర్ధన్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఎం. వెంకటరామారావు, మార్కెటింగ్ శాఖ అధికారులు జిల్లా ఆక్వా రైతుల సంఘం ప్రతినిధు లు పాల్గొన్నారు.



# కూటమి ప్రభుత్వం
# క్రైస్తవుల పక్షపాతి

**కాకినాడ (మనసులో మాట) మే 27**

కూటమి ప్రభుత్వం క్రైస్తవుల పక్షపాతి అని క్రిస్టియన్ కౌన్సిల్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు మోసా అబ్రహాం,బిషప్ అడపా ప్రసాద్ లు అన్నారు. బుధవారం కాకినాడ దుమ్ములపేట విక్టరీ రివైవల్ సెంటర్ మందిరంలో కొత్తపేటకు చెందిన పాస్టర్స్ క్రైస్తవ మందిరాల నిర్మాణాల కోసం గత ప్రభుత్వంలో చెల్లించిన రూ.30 వేల రూపాయలను కూటమి ప్రభుత్వంలో 10 మందికి రూ. 3 లక్షల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో క్రైస్తవ సంస్కృతిని ప్రోత్సహించడానికి ప్రార్థన మందిరాల నిర్మాణం,మరమ్మతుల కోసం ఆర్థిక సహాయాన్ని మైనార్టీ సంక్షేమ శాఖ ద్వారా అందించడం జరిగిందని,కొంత మంది పాస్టర్లకు ఈ పథకం ద్వారా లబ్ది చేకూరలేదన్నారు.కొత్తపేట నియోజకవర్గం చెందిన 45 మంది పాస్టర్స్ గత ప్రభుత్వంలో 30 వేల చొప్పున 45 మంది క్రైస్తవ మందిర నిర్మాణాల కోసం చెల్లించడం జరిగిందని, ఎమ్మెల్యే బండారు సత్యానందం సహకారంతో 35 మందికి 3 లక్షలు చొప్పున చెల్లించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో క్రిస్టియన్ కౌన్సిల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యక్షుడు కె.మోజేష్ కుమార్,ఎస్.ప్రభాకర్,పి.సల్మాన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ కృషితో కాకినాడ జిల్లాలో
# వర్కింగ్ ఉమెన్ హాస్టల్స్ ఏర్పాటు

**కాకినాడ (మనసులో మాట) మే 27**



కాకినాడ జిల్లా లో ఉద్యోగ, ఉన్నత చదువుల కోసం ఇతర ప్రాంతాల నుంచి పట్టణాలకు వచ్చే మహిళలకు సురక్షితమైన, భద్రమైన వసతి సౌకర్యం అందించే లక్ష్యంతో కేంద్రం సహకారం తో రాష్ట్ర ప్రభుత్వం కాకినాడ జిల్లాలో తొలుత పిఠాపురం, కాకినాడ నగరాల్లో వర్కింగ్ ఉమెన్ హాస్టల్స్ ఏర్పాటు చేయనుందని ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినట్లు కాకినాడ ఎం పి.తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన మాట్లాడుతూ సఖి నివాస్ పథకం ద్వారా కాకినాడ జిల్లాలో పిఠాపురం, కాకినాడ తో పాటు ఇతర పట్టణాల్లో మహిళల సంక్షేమం కోసం అన్ని వసతుల తో కూడిన వర్కింగ్ ఉమెన్ హాస్టల్స్ ఏర్పాటు చేయాలని గత ఏడాది డిసెంబర్ లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు లేఖలు రాయడంతో పాటు, ఢిల్లీలో కేంద్ర మహిళా,శిశు సంక్షేమ శాఖ మంత్రిని ప్రత్యేకంగా కలిసి విజ్ఞప్తి చేయడం జరిగింది న్నారు. దీంతో పాటు గడిచిన పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో ఈ అంశాన్ని లేవనెత్తడం తో కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించి వర్కింగ్ ఉమెన్ హాస్టల్స్ ఏర్పాటుకు హామీ ఇచ్చారని తెలిపారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సూచనలతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో నిరంతరం సంప్రదింపులు జరపడం తో రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించి తొలి దశలో జిల్లాలో రెండు వర్కింగ్ ఉమెన్ హాస్టల్స్ ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగింద న్నారు. ఒక్కో వసతి గృహంలో 30 మంది మహిళలకు వసతి కల్పించనుండగా ప్రతి హాస్టల్లో మహిళా ఉద్యోగుల పిల్లలు సంరక్షణ కోసం క్రెచ్ సౌకర్యం, మహిళల భద్రత, రక్షణ కోసం సెక్యూరిటీ గార్డులు, వార్డెన్లు, కేర్ టేకర్లు ను నియమించడం జరుగుతుందన్నారు. కాకినాడ జిల్లాలో మహిళల భద్రత, సంక్షేమం, ఉపాధి అవకాశాల పెంపునకు సఖి నివాస్ కేంద్రాలు ఎంతగానో దోహదం చేస్తాయని, రాబోయే రోజుల్లో జిల్లాలో మరిన్ని పట్టణాల్లో వర్కింగ్ ఉమెన్ హాస్టళ్లు ఏర్పాటుకు తనవంతు కృషి చేస్తానని ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ తెలిపారు.



# మాతా రమాబాయి అంబేడ్కర్ త్యాగాల ముందు ప్రణవిల్లుతున్నాం

- **దళిత చైతన్య వేదిక**

**రాజోలు, మే 27 మనసులోమాట :**


మాతా రమాబాయి త్యాగాల ముందు ప్రణవిల్లుతున్నామని దళిత చైతన్య వేదిక నాయకులు అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ధర్మపత్ని మాతా రమాబాయి అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమాన్ని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రాజోలు మండలం తాటిపాక గ్రామంలో దళిత చైతన్య వేదిక నాయకులు బుధవారం నిర్వహించారు. తొలుత రమాబాయి అంబేద్కర్ చిత్రపటానికి నాయకులు పూలమాలలేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వేదిక జిల్లా అధ్యక్షులు లిఖితపూడి బుజ్జి అధ్యక్షతన జరిగిన వర్ధంతి సభలో వేదిక వ్యవస్థాపకులు బత్తుల మురళీకృష్ణ మాట్లాడుతూ పీడిత వర్గాల విముక్తి కోసం కన్నబిడ్డలను మృత్యు కోరలకు బలిచేసిన పుణ్యమూర్తి మాతా రమాబాయి అంబేద్కర్ త్యాగాలు చిరస్మరణీయమన్నారు. అంబేద్కర్ ఉద్యమాలకు అన్నీ విధాల వెన్నుదన్నుగా నిలిచిన మాతా రమాబాయి అంబేద్కర్ త్యాగనిరతిని కొనియాడుతున్నట్లు నాయకులు మాట్లాడారు.


అంబేద్కర్, పూలే వంటి పుణ్యదంపతుల బాటలో పయనించి వారి ఆశయాలకు పునరంకితం కావాలని ఈ సందర్భంగా నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వేదిక ఉపాధ్యక్షులు చిలకపాటి శ్రీధర్, వేదిక మండల అధ్యక్షులు మందపాటి మధు, పొన్నమాటి భాస్కర్, కొల్లాబత్తుల సతీష్ బాబు, పొన్నమాటి రత్నకుమారి ఉప్పే జగదీష్, గోగి మోహన్,బత్తుల శేఖర్, సోడదాసు జోషి, పోతుల బుజ్జి, చిలకపాటి శ్రీతన్య, కోరుకొండ కమలాకర్, విల్సిత్, పిదాక్షిత్ ఆర్య తదితరులు పాల్గొన్నారు.


# తమిళనాడుకు చెందిన తండ్రి, కుటుంబ సభ్యుల విన్నపం

**కాకినాడ (మనసులో మాట) మే 27**

తమిళనాడు రాష్ట్రం లోని వెల్లూరు రేంజ్ క్రైం బ్రాంచ్ సీఐడీ అధికారులు ముగ్గురు కనిపించకుండా పోయిన ఘటనపై ప్రజల సహకారం కోరుతున్నారని కాకినాడ పోలీస్ బుధవారం ఒక ప్రకటన తెలిపారు. తమిళనాడు రాష్ట్రము లోని రాణిపేట జిల్లా అరక్కోణం రోడ్డు పరిధిలోని సోలింఘుర్ గ్రామానికి చెందిన డి. రాజేష్ కుమార్ (39), ఆయన కుమారుడు ఆర్. సశ్వంత్ రాజేష్ (7), తల్లి డి. లలిత (65) లు గత 2022 నవంబర్ 13 వ తేది నుండి కనిపించకుండా పోయినట్లు వెల్లూరు సీబీసీఐడీ పోలీస్ స్టేషన్లో కేసు నమోదైందని ఏ ప్రకటన లో తెలిపారు . దీనిపై డి. రాజేష్ కుమార్ భార్య ఆర్. సూర్య (36) ఫిర్యాదు చేసినట్లు తమిళనాడు వెల్లూరు రేంజ్ క్రైం బ్రాంచ్ సీఐడీ డీఎస్పీ బి. సురేష్ పాండ్యన్ బుధవారం విడుదల చేసిన ఆ ప్రకటనలో తెలిపారు. కుటుంబ సమస్యల కారణంగా డి. రాజేష్ కుమార్ తన కుమారుడు ఆర్. సశ్వంత్ రాజేష్, తల్లి డి. లలిత ను తీసుకొని వెళ్లినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. గత మూడున్నర సంవత్సరాలుగా భర్త, కుమారుడు, అత్త ఆచూకీ తెలియక కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారన్నారు. కుటుంబంలో ఏవైనా అపార్థాలు, మనస్పర్థలు ఉన్నా వాటిని పెద్ద మనసుతో క్షమించి, గత విషయాలను మరచి మళ్లీ అందరం కలిసి సంతోషంగా జీవించాలని కుటుంబ సభ్యులు కోరు కుంటున్నారు. కుటుంబ సమస్యలను సామరస్యపూర్వకంగా పరిష్కరించుకుని తిరిగి ఇంటికి రావాలని విజ్ఞప్తి చేస్తున్నారు.. పై ముగ్గురు ఎక్కడైనా కనిపించినా, ఆచూకీ తెలిసినా సమీప పోలీస్ స్టేషన్కు, కుటుంబ సభ్యులకు సమాచారం అందించాలని ప్రజలను కోరారు.క్రైం బ్రాంచ్ సీఐడీ 98658 68988, 94981 05739, 04162263834 కుటుంబ సభ్యులు పెద్ద అక్క 83309 43925, చిన్న అక్క 96771 36687, భార్య సూర్య 63749 27726.







మనసులో మాట



# పెదపాడు తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన జాయింట్ కలెక్టర్

**ఏలూరు/ పెదపాడు, మే. 27(మనసులో మాట)**

జిల్లాలో 22ఏ భూ సమస్యలపై అందిన అర్జీలను పరిశీలించి నిబంధనల మేరకు ఉన్న అర్జీలను వెంటనే పరిష్కరించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ డా. ఎం.జె. అభిషేక్ గౌడ అధికారులను ఆదేశించారు. పెదపాడు తహసీల్దార్ కార్యాలయాన్ని బుధవారం జేసీ ఆకస్మికంగా తనిఖీ చేసి పిజిఆర్ఎస్,22ఏ భూ సమస్యలపై అందిన అర్జీల పరిష్కారం, రీసర్వే, జనగణన, పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీ, తదితర అంశాలను తీసుకున్న చర్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా జేసీ అభిషేక్ గౌడ మాట్లాడుతూ 22ఏ భూ సమస్యలపై అందిన అర్జీలను క్షేత్రస్థాయిలో పరిశీలించి నిబంధనల మేరకు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు.జూన్ నెలలో పంపిణీ చేయవలసిన పట్టాదార్ పాస్ పుస్తకాలకు సంబంధించి రైతుల వివరాలు, విస్తీర్ణం, తదితర అంశాలపై సమాచారం సిద్ధం చేసుకుని, పట్టాదార్ పాస్ పుస్తకాల ప్రచురణకు ముందు వివరాలను సరిచూసుకొని, జూన్ నెలకు సంబంధించి పట్టాదార్ పాస్ పుస్తకాలు పంపిణీకి చర్యలు తీసుకోవాలని జేసీ మండల సిబ్బందిని ఆదేశించారు. ఇండ్లగణన కార్యక్రమాన్ని వెంటనే పూర్తిచేయాలని, పిజిఆర్ఎస్ లో అందిన అర్జీలను క్షేత్రస్థాయిలో పర్యటించి,అర్జీదారులను కలిసి వివరాలు తెలుసుకుని నిబంధనల మేరకు నిర్దేశించిన సమయంలోగా అర్జీలను పరిష్కరించాలన్నారు.

### మహానాడును పండగ వాతావరణంలో
# వీక్షించిన టిడిపి ప్రతినిధులు

**కోటనందూరు (మనసులో మాట) మే 27**

కోటనందూరు మండలంలో తెలుగుదేశం పార్టీ మహానాడు సంబరాలు మొదటి రోజు ఘనంగా జరిగినవిక్లస్టర్1 క్లస్టర్ 2 పరిధిలో గాడి రాజాబాబు పోతల సూరిబాబు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి సుమారు 1000 మంది ప్రతినిధులు హాజరై అమరావతిలో జరిగిన మహానాడు కార్యక్రమాన్ని వీక్షించారు. ఉదయం తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు దివంగత నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించిన అనంతరము డిజిటల్ స్క్రీన్ పై తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రారంభ ఉపన్యాసాన్ని మరియు వర్కింగ్ ప్రెసిడెంట్ ఐటీ విద్యామంత్రి నారా లోకేష్ ప్రసంగాలను ఎంతో ఆసక్తితో విన్నారు. అనంతరము మహిళా సాధికారత పై జరిగిన ప్రసంగాలు చక్కగా విని సంతోషించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన టిడిపి ప్రతినిధులకు చక్కటి విందు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో పెనుముచ్చు నాగేశ్వరరావు,అంకంరెడ్డి రమేష్, పెంటకోట భాస్కర్ సత్యనారాయణ,డాక్టర్ వెలగా వెంకటకృష్ణారావు, దంతులూరి చిరంజీవిరాజు, అంకంరెడ్డి బుల్లిబాబు, వాసం నాగేశ్వరరావు, సామినీడి కృష్ణార్జున, బైలపూడి శ్రీరామ్మూర్తి, షేక్ నవాబ్ జాని,సుర్ల సావిత్రి సింహాద్రి,గెద్దం కొండయ్య నాయుడు, వేగి గోపి, పిఎస్ఆర్, మాతిరెడ్డి భాస్కరరావు, ఎర్రా చిన సత్యనారాయణ,మేడపురెడ్డి జోగిబాబు,భీమిరెడ్డి అప్పలనాయుడు, బోడపాటి సత్యనారాయణ, ఎల్ ఎస్ ఎన్ మూర్తి, కొరుప్రోలు రఘునాథ్, పంపనబోయిన శివన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా లోని వయోజనులను విద్యావంతులుగా తీర్చిదిద్దేందుకు చర్యలు

- జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్.

**కాకినాడ (మనసులో మాట) మే 27**

కాకినాడ జిల్లా లోని వయోజనులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు చేపట్టిన ఉల్లాస్ అక్షరాంధ్ర 202627 2వ దశ కార్యక్రమాలు జిల్లాలో పటిష్టంగా అమలు చేసేందుకు నిర్దిష్ట ప్రణాళిక ప్రకారం పని చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ అధికారులను ఆదేశించారు. కాకినాడ కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్, జిల్లా సాక్షరత సమితి చైర్మన్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ అధ్యక్షతన 202627 అక్షరాంధ్ర ఉల్లాస్ పథకంపై వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు అందరి చేత జిల్లా కలెక్టర్ అక్షరాంధ్ర సంపూర్ణ అక్షరాస్యత ప్రతిజ్ఞను చేయించారు. జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ మాట్లాడుతూ ఉల్లాస్ అక్షరాంధ్ర 202627 రెండవ దశ కార్యక్రమం కింద కాకినాడ జిల్లాలో 96,091 మంది నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా నిర్దేశించడం జరిగిందన్నారు. జిల్లాలో వయోజనుల ను నాణ్యమైన అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు అధికారులు ప్రత్యేక కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. గతంలో మాదిరిగా కాకుండా సుమారుగా సంవత్సరం



పాటు సమయం ఉన్నందున నిర్దిష్ట కార్యచరణ ప్రణాళిక ప్రకారం నిర్దేశించిన షెడ్యూలును పూర్తి స్థాయిలో అమలుచేసేలా అధికారులు అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు.తొలుత వయోజనులను అక్షరాస్యులు గా తీర్చిదిద్దేందుకు ఆసక్తిగా ఉన్న, స్వచ్ఛందంగా పనిచేసేందుకు అవసరమైన వాలంటీర్లను గుర్తించి, వారికి విద్యాశాఖ ద్వారా పూర్తి స్థాయిలో శిక్షణ ఇప్పించాలన్నారు.

అనంతరం వయోజనులను గుర్తించి మ్యాపింగ్ చేయాలన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంత వయోజనులను గుర్తించేందుకు డీఆర్డీఏ, మెప్మా, ఐసీడీఎస్ శాఖల అధికారులు ప్రత్యేక శ్రద్ధ కనపరచాలన్నారు. కేవలం మహిళ వయోజనులు మాత్రమే కాకుండా పురుషులను కూడా అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు ద్వామా సిబ్బంది దృష్టి పెట్టాలన్నారు. ప్రధానంగా మత్స్యకార గ్రామాలను గుర్తించి



అక్కడ వయోజనులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలన్నారు. జిల్లా లో ఈ కార్యక్రమాలు సజావుగా జరిగేందుకు స్వర్ణ గ్రామ, వార్డు సచివాలయాన్ని తీసుకొని ఇంటింటా క్యాంపెనింగ్, గ్రామసభలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. క్షేత్రస్థాయిలో సమన్వయ లోపం లేకుండా వివిధ శాఖల అధికారులు సమిష్టిగా కృషిచేసి జిల్లాలోని వయోజనులను విద్యావంతులను చేసేందుకు ప్రతి ఒక్కరు చిత్తశుద్ధితో పని చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి డీఆర్వో తిప్పే నాయక్, వయోజన విద్యాశాఖ డిప్యూటీ డైరెక్టర్ పి.పోశయ్య, సమాచార పౌర సంబంధాల శాఖ డీడీ పి. తిమ్మప్ప, ద్వామా పీడీ ఎస్. మధుసూదన్, ఐసీడీఎస్ పీడీ సీహెచ్ లక్ష్మి, జీఎస్డబ్ల్యు అధికారి జె. వేణుగోపాల్, డీఆర్డీఏ ఏపీడీ జిలాని, విద్యా శాఖ ఏడీ డీ. శ్రీరామ్, కాకినాడ, పెద్దాపురం డీడీవోలు పి.వాసుదేవరా, ఎం. శ్యామల, వయోజన విద్య శాఖ ఏపీవో ఎ.వెంకట రెడ్డి, స్టటిస్టికల్ అసిస్టెంట్స్ వి.ఎస్. ఆనంద్ బాబు, పి.రాజేష్, సూపర్వైజర్లు పి.శ్యామల రావు, ఏ. తేజేశ్వరరావు ఇతర అధికారి తదితరులు పాల్గొన్నారు.

### భూగర్భ జలాలను పెంచవలసిన బాధ్యత
# మనందరిపై ఉంది

**ఏలూరు/ పెదవేగి, మే 27(మనసులో మాట)**

పెదవేగి మండలం జగన్నాధపురం గ్రామంలో బుధవారం రెండు ఇంజక్షన్ రీఛార్జీ వెల్స్ ను, ఒక ఫిజియో మీటరును పరిశీలించి, ఫిజియో మీటరు నుండి టెలిమీటరు ద్వారా భూగర్భ జలాలు మట్టములను స్వయంగా జిల్లా కలెక్టరు కె.వెట్రి సెల్వి పరిశీలించారు. అనంతరం స్వర్ణవార్డు సచివాలయంలో అధికారులు, రైతులతో సమీక్ష సమావేశాన్ని జిల్లా కలెక్టరు నిర్వహించారు. రైతులు కోరిక మేరకు జగన్నాధపురం గ్రామంలో చింతగుంట నుండి పాదూరు చెరువు వరకూ, రావులగుంట చెరువు నుండి చింతలగుంట చెరువు వరకూ ఫీడర్ ఛానల్ పనులకు రూ 50 వేలు రూపాయలను జిల్లా కలెక్టరు తక్షణం మంజూరు చేశారు.దీంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో భూగర్భజలాలు స్థాయిని శాస్త్రీయంగా అంచనాను స్వయంగా పరిశీలించామని తెలిపారు.భూగర్భజలాలు స్థాయి నిరంతరం తగ్గిపోతున్న నేపథ్యంలో వాటిని కాపాడుకోవడం అత్యంత అవసరమని తెలిపారు.జిల్లాలో 72 ఫిజోమీటర్ల నుండి టెలిమీటర్ల ద్వారా భూగర్భ జలమట్టాన్ని ఎప్పటికప్పుడు కొలవడం జరుగుతుందని తెలిపారు. ఏప్రిల్ మాసంలో జిల్లాలో భూగర్భజలాలు మట్టములు సరాసరి 21.28 మీటర్లు, పెదవేగి మండలంలో 27.92 మీటర్లు ఉందని తెలిపారు. ఈ రోజు జగన్నాధపురంలో పిజోమీటర్ల నుండి టెలిమీటర్ల ద్వారా కొలవగా 25.26 మీటర్లు ఉందని, 36 మీటర్లు వాటరు లెవెల్స్ ను పెంచుటకు చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించామని తెలిపారు. జల మట్టాన్ని క్రమం తప్పకుండా పరిశీలించడం ద్వారా భవిష్యత్తు నీటినిర్వహణకు సమగ్రప్రణాళికలు రూపొందించ వచ్చునని పేర్కొన్నారు. జిల్లాలో గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన పిజియోమీటర్లను నిరంతరం పర్యవేక్షించాలని, సేకరించిన డేటా అనుగుణంగా భూగర్భజలాలు స్థాయిని పెంచుటకు చర్యలు చేపట్టాలని ఇందుకు నిధులు కొరతలేదని స్పష్టం చేశారు. భూగర్భ జలాలు పెంపుదలకు ప్రతి పౌరుడు సామాజిక బాధ్యతగా స్వీకరించాలని అన్నారు. నీటి వనరులు సంరక్షణకు ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు ప్రజలు సహకరించినప్పుడే నాణ్యతా ప్రమాణాలతో మంచి ఫలితాలు వస్తాయని అన్నారు. వర్షపునీటిని వృధా కాకుండా భూమిలోకి ఇంకిపోయేలా చర్యలు తీసుకోవాలని, ప్రతి ఇంటిలో వర్షపు నీటిసంరక్షణ పద్ధతులను అమలు చెయ్యాలని సూచించారు. చెరువులు, కాలువలు, కుంటలను పరిరక్షించడం ద్వారా భూగర్భ జలాలు మట్టం పెరుగుతుందని తెలిపారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలు నాటడం, నీటి వినియోగంలో మితవ్యయం పాటించడం ఎంతో అవసరమని అన్నారు. గ్రామాలు, పట్టణాల్లో ప్రజలు భాగస్వామ్యంతో అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించాలని అధికారులకు ఆదేశించారు. భవిష్యత్తు తరాలకు తగిన నీటి వనరులు అందుబాటులో ఉండాలంటే ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని జిల్లా కలెక్టరు పిలుపునిచ్చారు.



## పోలవరం ప్రాజెక్ట్ భూసేకరణ, నిర్వాసితులకు పరిహారంలలో

# అవినీతికి పాల్పడే వారిపై క్రిమినల్ చర్యలు

**ఏలూరు, మే, 27(మనసులో మాట)**

పోలవరం ప్రాజెక్ట్ భూ సేకరణ, నిర్వాసితులకు పరిహారం, తదితర అంశాలలో అవినీతికి పాల్పడేవారిపై క్రిమినల్ చర్యలు తీసుకుంటానని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి హెచ్చరించారు. స్థానిక కలెక్టరేట్ నుండి బుధవారం పోలవరం ప్రాజెక్ట్ ఆర్ అండ్ ఆర్ ప్యాకేజి, భూసేకరణ, రహదారులు, ప్రభుత్వ ప్రాజెక్ట్ ల భూసేకరణపై సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ దేశంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన పోలవరం ప్రాజెక్ట్ ను త్వరితగతిన పూర్తిచేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషిచేస్తున్నదని, ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా పనిచేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణానికి సహకరించిన అర్హులైన నిర్వాసితులందరికీ పునరావాస పరిహారం పూర్తి స్థాయిలో అందించేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.



పోలవరం ప్రాజెక్ట్ భూసేకరణ, ఆర్ అండ్ ఆర్ పరిహారం అందించడం, నిర్వాసితుల గుర్తింపు, నిర్వాసితులకు గృహాల నిర్మాణం, తదితర పనులలో కొందరు అవినీతికు పాల్పడుతున్నట్లు తనకు ఫిర్యాదులు అందుతున్నాయని, ఇది తీవ్రమైన విషయమన్నారు. అవినీతికి పాల్పడే వారి వివరాలను ఆధారాలతో సహా 9491041188, 18002331077, 08812224519 నెంబర్ల కు ఫిర్యాదు చేసిన వెంటనే సంబంధిత వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ చెప్పారు. ఫిర్యాదీదారుల వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని, ఫిర్యాదును విచారణ చేసి,బాధ్యులపై తక్షణ చర్యలు తీసుకుంటామని కలెక్టర్ చెప్పారు.నిర్వాసితులు ఫిర్యాదు చేయవలసిన నెంబర్ పై ఆయా గ్రామాలలో విస్తృత ప్రచారం నిర్వహించాలని, తహసీల్దార్ కార్యాలయాలతోపాటు అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రధాన కూడళ్ల వద్ద ఫోన్ నెంబర్ తో ఫ్లెక్స్ లు ఏర్పాటుచేయాలన్నారు. పోలవరం ప్రాజెక్ట్ నిర్వాసితులకు భూసేకరణ పూర్తి అయి చేపట్టిన 1443 ఇళ్ళలో జూన్, రెండవ వారానికి 50 శాతం ఇళ్ల నిర్మాణాన్ని పూర్తిచేసేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా గృహ నిర్మాణ అధికారి సత్యనారాయణ ను కలెక్టర్ ఆదేశించారు. పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణానికి సంబందించి పునరావాస ప్యాకేజి అందవలసిన అర్హులైన నిర్వాసితుల వివరాలను వెంటనే అందించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో చేపట్టిన రహదారుల పనులు, రైల్వే ఓవర్ బ్రిడ్జి లు, సెల్ టవర్ల కు సంబంధించి భూ సేకరణ పనులను వెంటనే పూర్తిచేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

## ఉప్పాడ మత్స్యకారులు మృతి బాధాకరం

- **బాధిత కుటుంబాలను అన్ని విధాలా ఆదుకుంటాం**
- **కాకినాడ ఎంపీ ఉదయ్ శ్రీనివాస్**

**కాకినాడ (మనసులో మాట) మే 27**



కాకినాడ జిల్లా సామర్లకోట వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఉప్పాడ ప్రాంతానికి చెందిన ఇద్దరు మత్స్యకారులు మృతి చెందగా మరో ఐదుగురికి తీవ్ర గాయలవడం పట్ల ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ బుధవారం దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. జీవనోపాధి కోసం పెద్దాపురం వెళుతున్న మత్స్యకారులు రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం బాధా కరమని, మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ప్రమాదంలో గాయపడ్డ క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులకు, ప్రభుత్వ యంత్రాంగానికి సూచించారు. బాధిత కుటుంబాలను ప్రభుత్వ పరంగా అన్ని విధాల ఆదుకుంటామని ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ తెలిపారు.



## కిర్లంపూడిలో ఘనంగా డిజిటల్ మహానాడు

- **క్లస్టర్-11 ఇంచార్జి కుర్ల చినబాబు ఆధ్వర్యంలో నిర్వహణ**
- **మహానాడు లైవ్ వీక్షించిన జ్యోతుల నవీన్ కుమార్**
- **డిజిటల్ మహానాడుతో టీడీపీ శ్రేణుల్లో నూతనోత్సాహం**

**కిర్లంపూడి (మనసులో మాట) మే 27**

కాకినాడ జిల్లా కిర్లంపూడి మండలంలోని క్లస్టర్ 11 పరిధిలో కుర్ల చిన్నబాబు అధ్యక్షతన నిర్వహించిన డిజిటల్ మహానాడు లైవ్ వీక్షణ కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది. జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా టీడీపీ అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్ ఆదేశాల మేరకు కిర్లంపూడి క్లస్టర్ 11 ఇంఛార్జ్ కుర్ల చినబాబు ఆధ్వర్యంలో తోట గోపాలకృష్ణ కల్యాణమండపంలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.మహానాడు ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షించేందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో తరలిరావడంతో ప్రాంగణం పసుపుమయంగా,పసుపు జెండాలతో,పార్టీ నినాదాలతో సందడిగా మారింది.ఎల్ఈడి స్క్రీన్ల ద్వారా మహానాడు కార్యక్రమాన్ని ప్రత్యక్షంగా వీక్షించిన టీడీపీ శ్రేణులు పార్టీ అధినేతల ప్రసంగాలకు హర్షధ్వానాలతో స్పందించారు.మహానాడు కార్యక్రమ ఏర్పాట్లను జ్యోతుల నవీన్ కుమార్ పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్టీ బలోపేతమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త గ్రామస్థాయిలో మరింత చురుకుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. మహానాడు ద్వారా పార్టీ సిద్ధాంతాలు, భవిష్యత్ కార్యాచరణ ప్రజలకు చేరువవుతున్నాయని పేర్కొన్నారు.రాబోయే రోజుల్లో పార్టీ కార్యక్రమాలను మరింత విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు అందరూ సమన్వయంతో పనిచేయాలని సూచించారు.నాయకత్వం ఇచ్చిన దిశానిర్దేశాలతో పార్టీ మరింత బలపడుతుందనే విశ్వాసాన్ని టీడీపీ శ్రేణులు వ్యక్తం చేశాయి.ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ కార్య నిర్వహణ కార్యదర్శి చదరం చంటిబాబు,తూము కుమార్,గుడాల రాంబాబు, కాళ్ళ వెంకటేష్,గౌతు చినబాబు,ఆళ్ల బాబులు,గండే చినకాశీ,గండే చల్లారావు, ఎరికిరెడ్డి బాబ్జి,వేలంక, సింహాద్రిపురం ,కిర్లంపూడి టౌన్ అధ్యక్షుడు ఇంటి చెల్లారావు, కాకిలేటి జయబాబు ,మద్దాల మణికంఠ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## జిజిహెచ్ ఆర్ఎంసి సెక్యూరిటీ గార్డ్స్

# రిలే నిరాహారదీక్ష 64 వ రోజు

- **కార్తికేయ సెక్యూరిటీ సర్వీసెస్ స్థానిక ఇంచార్జి**
- **రాతపూర్వక హామీతో తాత్కాలికంగా ఉద్యమ విరమణ**
- **జిల్లా కలెక్టర్ వారి ఆదేశాలు, డిసిఎల్ సమక్షంలో చర్చలు**
- **సూపరింటెండెంట్ చొరవ పట్ల సిఐటియు ధన్యవాదములు**
- **అండగా నిలిచిన కార్మిక సంఘాలు, మీడియాకు కృతజ్ఞతలు**




**కాకినాడ (మనసులో మాట) మే 27**

జిజిహెచ్ ఆర్ఎంసి సెక్యూరిటీ గార్డ్స్ రిలే నిరాహార దీక్ష 64వ రోజు అయిన బుధవారం కూడా కొనసాగింది. కార్తికేయ సెక్యూరిటీ సర్వీసెస్ సంస్థ స్థానిక ఇంచార్జ్ శ్రీనివాస్ రాతపూర్వక హామీతో తాత్కాలికంగా ఉద్యమాన్ని విరమిస్తున్నట్లు సిఐటియు అనుబంధ సెక్యూరిటీ గార్డ్స్ యూనియన్ నాయకులు బుధవారం ప్రకటించారు. జిల్లా కలెక్టర్ వారి ఆదేశాలు, డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ సమక్షంలో జరిగిన చర్చల నేపథ్యంలో సోమవారం ఉదయం జిజిహెచ్ సూపర్డెంట్ డాక్టర్ శ్రీనివాస్ సెక్యూరిటీ సంస్థ స్థానిక ఇన్చార్జిని పిలిచి మాట్లాడారు. లేబర్ ఆఫీసులో రాత పూర్వకంగా తెలియజేసిన అంశాలను తక్షణమే అమలు చేయాలని ఆదేశించారు. తదుపరి సిఐటియు నాయకులు సెక్యూరిటీ గార్డ్స్ శ్రీనివాస్ తో చర్చలు కొనసాగించి ఒక రాత పూర్వక ఒప్పందం చేసుకోవడం జరిగిందని బుధవారం జరిగిందని సి.ఐ.టి.యు నగర కో కన్వీనర్ పలివెల వీరబాబు తెలిపారు. జీతాల పెంపుదల, క్యాజువల్ లీవులు అమలు తదితర డిమాండ్స్ పై కార్తికేయ సెక్యూరిటీ సర్వీసెస్ యాజమాన్య ప్రతినిధులు జూన్ రెండో వారంలో కాకినాడ వస్తారని ఆ సందర్భంగా సెక్యూరిటీ గార్డ్స్, సి.ఐ.టి.యు నాయకులతో చర్చించి నిర్ణయం తీసుకోవడం జరుగుతుందన్నారు. విధులకు దూరం చేసిన 5 గురు సెక్యూరిటీ గార్డ్స్ లో ముగ్గురిని మే 28 వ తేదీ నుండి విధుల్లోకి తీసుకుంటామని, మరొక ఇద్దరిపై ఎఫ్.ఐ.ఆర్ ఉన్నందున యాజమాన్య ప్రతినిధుల సమక్షంలో చర్చల సందర్భంగా నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని శ్రీనివాస్ రాతపూర్వక హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పలివెల వీరబాబు మాట్లాడుతూ అనేక రకాల ఇబ్బందులు పడుతున్న కుటుంబాల వారే జిజిహెచ్ ఆర్.ఎం.సి లలో పని చేయడానికి వస్తుంటారని, కాంట్రాక్టు సంస్థలు ఇష్టాను సారంగా విధులకు దూరం చేయడం సమంజసం కాదన్నారు. జిల్లా కలెక్టర్ హరీంధిర ప్రసాద్ సెక్యూరిటీ గార్డ్స్ సమస్యలపై స్పందించిన తీరు అభినందనీయమని ధన్యవాదాలు తెలిపారు. డిసిఎల్ ఎన్. బుల్లిరాణి సమక్షంలో జరిగిన చర్చలు సెక్యూరిటీ గార్డ్స్ కి నమ్మకం కలిగించాయన్నారు. ప్రస్తుత సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస్ చొరవతో సెక్యూరిటీ గార్డ్స్ సమస్యల పరిష్కారానికి మార్గం సుగమం అవుతుందన్నారు.

సెక్యూరిటీ గార్డ్స్ ఉద్యమానికి అండగా నిలిచిన కార్మిక సంఘాలు ముఖ్యంగా జిజిహెచ్ శానిటేషన్ వర్కర్స్ యూనియన్, మెస్ వర్కర్స్ యూనియన్ తో పాటు మీడియా ప్రతినిధులకు కూడా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నగర కన్వీనర్ మలక వెంకటరమణ, జిల్లా కమిటీ సభ్యుడు మేడి శెట్టి వెంకటరమణ లతో పాటు సెక్యూరిటీ గార్డ్స్ రిలే నిరాహారదీక్ష కూర్చున్న లంకే ధర్మ, కాదా భాగ్యలక్ష్మి, శేరు దుర్గ, పోతుల దేవి, ఎస్. శివ గంగ లతో పాటు సోమరాజు, బాలరాజు, భాస్కర రావు, ధర్మారావు, లక్ష్మి, శ్రీనివాస్, ఆదినారాయణ, సత్యవతి తదితరులు పాల్గొన్నారు. కార్తికేయ సెక్యూరిటీ సర్వీసెస్ స్థానిక ఇంచార్జి శ్రీనివాస్ నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింప చేసారు.

## జూన్ 1న సీఎం చంద్రబాబు నాయుడు తుని పర్యటన ఖరారు



**తుని (మనసులో మాట) మే 27.**

కాకినాడ జిల్లా,తునిలో జూన్ 1వ తేదీన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటన ఖరారైంది. ఆరోజు తుని మండలం, చామవరంలో పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొని ప్రజావినతులు స్వీకరించి పార్టీ శ్రేణులతో ప్రత్యేక సమావేశం అవుతారు. ఈ మేరకు పోలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు, ఎమ్మెల్యే యనమల దివ్య పార్టీ నాయకులకు అధికారులకు పోలీస్ సిబ్బందికి సీఎం పర్యటనకు ఏర్పాట్లు కు దిశా నిర్దేశం చేశారు.

## శంఖవరం లో ఘనంగా డిజిటల్ మహానాడు ప్రత్యక్ష ప్రసారం



**శంఖవరం (మనసులో మాట) మే 27**

తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న డిజిటల్ మహానాడు కార్యక్రమంలో భాగంగా కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గంలో ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ఆదేశాల మేరకు డిజిటల్ మహానాడు వర్చువల్ క్లస్టర్ సమావేశాలు ఘనంగా బుధవారం నిర్వహించారు .7వ క్లస్టర్ ఇంచార్జ్,రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ వెన్నా శివ ఆధ్వర్యంలో అన్నవరం కేకే ఫంక్షన్ హాల్ నందు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన భారీ ఎల్ఈడీ స్క్రీన్లపై డిజిటల్ మహానాడును వర్చువల్ గా వీక్షించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ, నియోజకవర్గ పరిశీలకురాలు పి విజయలక్ష్మి హాజరై టిడిపి శ్రేణులతో కలిసి ప్రత్యక్ష ప్రసారాన్ని తిలకించారు.అలాగే కార్యక్రమానికి శంఖవరం క్లస్టర్ నుంచి నుంచి బూత్ కన్వీనర్లు కో.కన్వీనర్లు,భారీగా కార్యకర్తలు,నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సాహంగా కార్యక్రమాన్ని తిలకించారు.ఈ సందర్భంగా వెన్నా శివ మాట్లాడుతూ తమ నాయకుడు సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు ఇంధన పొదుపు లక్ష్యంగా డిజిటల్ మహానాడు నిర్వహిస్తున్నామని తెలిపారు. తెలుగువాడు ఆత్మగౌరవం చాటిన పార్టీ తెలుగు దేశం మేనని,పేదవానికి కూడు ,గూడు,గుడ్డ నినాదంతో పార్టీ స్థాపించిన అతి తక్కువ కాలంలోనే అధికారం చేపట్టిన ఘనత టిడిపికే దక్కుతుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారథ్యంలో రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి దిశగా ముందుకు సాగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు గాబు కృష్ణమూర్తి, సాధనాల లక్ష్మీ బాబు,కంచి బోయిన శ్రీను,కేశంగి జన,రౌతు శివ,గాబు శివ,జ్యోతుల శివ,కొయ్యా రమణ తదితరులు పాల్గొన్నారు

# డిజిటల్ మహానాడుకు తరలివచ్చిన కార్యకర్తలు





- **గొల్లపాలెం, టి.మామిడాడ, కోలంక కేంద్రాల్లో ప్రత్యేక డిజిటల్ స్క్రీన్లు**
- **ముఖ్య అతిథిగా పాల్గొన్న సీనియర్ తెదేపా నాయకుడు వాసంశెట్టి సత్యం**
- **కాజులూరు**

**మనసులో మాట**
**మే 27**

కాజులూరు మండలంలోని గొల్లపాలెం, టి.మామిడాడ, కోలంక గ్రామాల్లో నిర్వహించిన డిజిటల్ మహానాడుకు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, అభిమానులు, నాయకులు భారీ సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. పార్టీ రాష్ట్రస్థాయి మహానాడు కార్యక్రమాన్ని గ్రామస్థాయిలో ప్రతి కార్యకర్త వీక్షించేలా ప్రత్యేకంగా భారీ ఎల్ఈడి డిజిటల్ స్క్రీన్లు ఏర్పాటు చేశారు. ఉదయం నుంచే కార్యకర్తలు పార్టీ జెండాలు, బ్యానర్లు, ఫ్లెక్సీలతో మహానాడు కేంద్రాలకు చేరుకుని ఉత్సాహభరిత వాతావరణాన్ని నెలకొల్పారు. గ్రామాల్లో పసుపు జెండాలతో పండుగ వాతావరణం కనిపించింది. మహిళలు, యువకులు, సీనియర్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని పార్టీ పట్ల తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సీనియర్ తెదేపా నాయకుడు మాట్లాడుతూ మహానాడు అనేది పార్టీ భవిష్యత్ కార్యాచరణకు దిశానిర్దేశం చేసే ముఖ్య వేదిక అని పేర్కొన్నారు. గ్రామీణాభివృద్ధి, రైతు సంక్షేమం, యువత ఉపాధి, మహిళా సాధికారత అంశాలపై పార్టీ ప్రత్యేక దృష్టి సారిస్తోందని తెలిపారు. ప్రతి కార్యకర్త పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని సూచించారు. పార్టీ అధినేతల ప్రసంగాలు, ప్రభుత్వ భవిష్యత్ ప్రణాళికలు కార్యకర్తల్లో మరింత ఉత్సాహాన్ని నింపాయని అన్నారు. మహానాడు ప్రత్యక్ష ప్రసారాన్ని కార్యకర్తలు ఆసక్తిగా వీక్షిస్తూ పలుమార్లు నినాదాలతో సభా ప్రాంగణాన్ని మార్మోగించారు. స్థానిక నాయకులు, క్లస్టర్ ఇన్చార్జీలు, గ్రామ కమిటీ సభ్యులు సమన్వయంతో ఏర్పాట్లు నిర్వహించారు. కార్యకర్తలకు తాగునీరు, అల్పాహారం వంటి సౌకర్యాలు కల్పించారు. డిజిటల్ మహానాడు ద్వారా గ్రామ స్థాయిలో పార్టీ బలం మరోసారి స్పష్టమైందని నాయకులు అభిప్రాయపడ్డారు. కార్యక్రమం మొత్తం ఉత్సాహభరితంగా, శాంతియుత వాతావరణంలో కొనసాగింది. 30 మంది మహిళ కార్యకర్తలకు భూపతిరాజు రామచంద్రరాజు చీరలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మండల తెదేపా అధ్యక్షుడు చవ్వాకుల నారాయణమూర్తి మేడిశెట్టి పెద్ద, క్లస్టర్ ఇన్చార్జులు వనుము వీరబ్రహ్మం , పలివెల రాజు , సలాది సాయిబాబా కోటిపల్లి ,సిరిపురం డిసిలు దాట్ల విజయ గోపాలరాజు వేపకాయల బాబ్జి, చంద్రు వీర్రాజు చౌదరి అంగర కృష్ణ, దాట్ల బుచ్చిబాబు, పల్లిపాలెం నీటి సంఘం అధ్యక్షుడు రాయుడు వెంకటరమణ సహకార సంఘ అధ్యక్షుడు నరసింహామూర్తి, సలాది నానాజీ, నిమ్మకాయల రామమూర్తి, కురుపూడి కొండ పోతు జ్యోతి కుమార్ పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

# తణుకులో పండుగలా మహానాడు





- **మహానాడుకు విశేష స్పందన వెల్లువెత్తిన పసుపు దళం**

**తణుకు (మనసులో మాట) మే, 27:**

తెలుగుదేశం పార్టీ వార్షిక పండుగ 'మహానాడు' వేడుకలు తణుకు నియోజకవర్గంలో అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు, నియోజకవర్గవ్యాప్తంగా పసుపు శ్రేణులు, కార్యకర్తలు, అభిమానులు ఈ కార్యక్రమాల్లో కనువిందుగా పాల్గొని విజయవంతం చేశారు. ఎటు చూసినా పసుపు జెండాలు, తోరణాలతో తణుకు నియోజకవర్గం పండగ వాతావరణాన్ని సంతరించుకుంది.

**10 క్లస్టర్లుగా నియోజకవర్గం విభజన**

స్థానిక ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ వ్యూహాత్మక నేతృత్వంలో నియోజకవర్గ పరిధిని మొత్తం 10 ప్రధాన క్లస్టర్లుగా విభజించారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చే కార్యకర్తలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, వర్చువల్ విధానం ద్వారా మహానాడును వీక్షించేలా అత్యాధునిక సాంకేతిక ఏర్పాట్లు పూర్తి చేశారు. ఆయా క్లస్టర్ల పరిధిలోని సమీప గ్రామాల నాయకులు, మహిళలు, యువత ఉదయం నుండే భారీ సంఖ్యలో తరలివచ్చారు.

**డిజిటల్ స్క్రీన్లపై ప్రత్యక్ష ప్రసారాలు**

గ్రామాల్లోని ప్రముఖ కళ్యాణ మండపాలు, ఫంక్షన్ హాళ్లలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన భారీ ఎల్ఈడీ స్క్రీన్ల ద్వారా పార్టీ శ్రేణులు మహానాడు ప్రత్యక్ష ప్రసారాలను ఆసక్తిగా వీక్షించారు. పార్టీ అగ్రనేతల ప్రసంగాలకు కార్యకర్తల నుంచి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ ల ప్రసంగాలకు వేదికల వద్ద ఈలలు, చప్పట్లతో హర్షధ్వానాలు వ్యక్తమయ్యాయి.

***సమన్వయంతో పనిచేసిన క్లస్టర్ ఇన్చార్జ్‌లు***

కార్యక్రమం సజావుగా సాగేందుకు ముందుగా నియమించిన క్లస్టర్ ఇన్చార్జ్‌లు పర్యవేక్షణ బాధ్యతలను విజయవంతంగా నిర్వహించారు. విచ్చేసిన ప్రతి ఒక్కరికీ త్రాగునీరు, భోజన వసతి సౌకర్యాలు కల్పించారు. క్రమశిక్షణతో కూడిన ఏర్పాట్లు మహానాడు విజయానికి ఎంతగానో దోహదపడ్డాయి.

**క్యాడర్‌లో సరికొత్త ఉత్సాహం**

ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ స్వయంగా ఆయా క్లస్టర్లను సందర్శించి కార్యకర్తల్లో జోష్ నింపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే వెన్నుముకని, రాబోయే రోజుల్లో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు ఈ మహానాడు వేదికలు దిక్సూచిగా మారుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే ఆధ్వర్యంలో జరిగిన ఈ డిజిటల్ మహానాడు కార్యక్రమాలు తణుకు నియోజకవర్గ టీడీపీ శ్రేణుల్లో సరికొత్త పొలిటికల్ జోష్‌ను, నూతనోత్తేజాన్ని నింపాయి.

మనసులోమాట

# ఎన్టీఆర్ ఆశయ సాధనకు కృషి చేస్తాం-టీడీపీ శ్రేణుల ప్రతిన

- **ఇంధన పొదుపు, సాంకేతిక వినియోగాన్ని ప్రోత్సహించేందుకే డిజిటల్ మహానాడు**
- **డబుల్ ఇంజన్ సర్కార్ ద్వారా రాష్ట్రానికి పెట్టుబడుల వెల్లువ**
- **మహిళా సాధికారతకు తెదేపా ప్రాధాన్యమిస్తుంది**
- **డిజిటల్ మహానాడుతో తెదేపా శ్రేణుల్లో ఉత్సాహం**
- **ఈవీ వాహనంపై మహానాడుకు తరలివచ్చిన ఎమ్మెల్యే**
- **6 క్లస్టర్ మహానాడుల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.**
- **నియోజకవర్గం లో 10 కస్టర్ లో డిజిటల్ మహానాడు నిర్వహణ**

**కొత్తపేట (మనసులో మాట )మే 27**



నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ 44వ మహానాడు ను డిజిటల్ విధానంలో ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే బండారు సత్యానందరావు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా క్లస్టర్ల వారీగా జరుగుతున్న ఈ మహానాడులో భాగంగా కొత్తపేట నియోజకవర్గ పరిధిలోని 10 క్లస్టర్లలో ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టినట్లు పేర్కొన్నారు.
మహానాడు కార్యక్రమాలకు ప్రాధాన్యతను చాటిచెప్పేలా ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఈవీ వాహనంపై వాడపాలెంలోని తన నివాసం నుంచి బయలుదేరి కొత్తపేట కాపు కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన 6వ క్లస్టర్ సమావేశానికి చేరుకున్నారు. అక్కడ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. అనంతరం మహానాడు రిజిస్ట్రేషన్ కార్యక్రమంలో పాల్గొని పార్టీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమం ప్రారంభంలో పార్టీ గీతాన్ని ఆలపిస్తూ కార్యకర్తల్లో ఉత్తేజాన్ని నింపారు. మహానాడు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన టీడీపీ వ్యవస్థాపకుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే పార్టీ ఆవిర్భావం నుంచి కార్యకర్తలకు ఎన్టీఆర్ అందించిన ప్రేరణను గుర్తు చేశారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తే టీడీపీకి అసలైన బలం అని అన్నారు.
ఎల్ఈడీ స్క్రీన్ల ద్వారా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ ప్రసంగాలను కార్యకర్తలతో కలిసి వీక్షించిన ఎమ్మెల్యే, రాష్ట్ర అభివృద్ధి కోసం ఎన్డీఏ కూటమి ప్రభుత్వం సమర్థంగా పనిచేస్తోందన్నారు. డబుల్ ఇంజిన్ సర్కార్ ద్వారా రాష్ట్రానికి పెట్టుబడులు, మౌలిక సదుపాయాలు, ఉపాధి అవకాశాలు పెరుగుతున్నాయని వివరించారు.
మీడియాతో మాట్లాడిన ఆయన, ఇంధన పొదుపు సాంకేతిక వినియోగాన్ని ప్రోత్సహించే ఉద్దేశంతో ఈసారి మహానాడును డిజిటల్ రూపంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు సూచనల మేరకు క్లస్టర్ స్థాయిలో కార్యక్రమాలు నిర్వహించడం వల్ల గ్రామ స్థాయి కార్యకర్తల్లోనూ పాల్గొనాలనే ఆసక్తి పెరిగిందన్నారు.
తాను తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి కార్యకర్తగా కొనసాగుతూ నాలుగు సార్లు ఎమ్మెల్యేగా ప్రజలకు సేవ చేసే అవకాశం పొందడం గర్వంగా ఉందన్నారు. ప్రజల ఆశీర్వాదం, పార్టీ నాయకత్వం నమ్మకం వల్లే ఈ స్థాయికి చేరుకున్నానని పేర్కొన్నారు.
మహానాడు కేవలం రాజకీయ సమావేశం మాత్రమే కాదని, పార్టీ సిద్ధాంతాలు, భవిష్యత్ కార్యాచరణ, ప్రజా సమస్యలపై చర్చించే మహా వేదిక అని ఎమ్మెల్యే అన్నారు. అధికారంలో ఉన్నా లేకపోయినా ప్రజల పక్షాన నిలబడటం టీడీపీ ప్రత్యేకత అని స్పష్టం చేశారు.
అనంతరం ఆవిడి శ్యామల గార్డెన్‌లో నిర్వహించిన 8వ క్లస్టర్ మహానాడు, వానపల్లి సొసైటీలో జరిగిన 7వ క్లస్టర్ సమావేశాల్లో కూడా పాల్గొని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. "స్త్రీ శక్తి" అంశాన్ని ప్రధాన థీమ్‌గా తీసుకుని నిర్వహించిన కార్యక్రమాల్లో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొనడం విశేషంగా నిలిచింది. మహిళా సాధికారతకు టీడీపీ ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తుందని ఎమ్మెల్యే తెలిపారు.
మహానాడు వేడుకలతో టీడీపీ శ్రేణుల్లో పండుగ వాతావరణం నెలకొంది. పార్టీ భవిష్యత్ విజయాలకు కార్యకర్తల సమిష్టి కృషి ఎంతో అవసరమని పిలుపునిచ్చారు. కార్యక్రమం రాష్ట్ర బీసీ వెల్ఫేర్ ఛైర్మన్ రెడ్డి అనంత కుమారి తదితరులు పాల్గొన్నారు.
అనంతరం దేవరపల్లి ,గోపాలపురం,రావులపాలెం, ర్యాలీ గ్రామంలో జరిగిన మహానాడు కార్యక్రమంలో అదేవిధంగా రావులపాలెం లో జరిగిన మహానాడు లో అమలాపురం ఎంపి గంటి హరీష్ మధుర్ పాల్గొన్నారు నియోజకవర్గం లో నాలుగు మండలలో 10 కస్టర్ లో డిజిటల్ మహానాడు నిర్మించారు

# వచ్చే ఆగష్టు నాటికి 2021 గృహాల లక్ష్యం పూర్తి చేయాలి

- **స్టేజ్ కన్వర్షన్ లక్ష్యాలను అనుసరించి కార్యాచరణ సిద్ధం చేయాలి**
- **జిల్లా కలెక్టర్ కె దినేష్ కుమార్**

**రంపచోడవరం (మనసులో మాట) మే 27**



ప్రధానమంత్రి ఆవాస్ యోజన గ్రామీణ మరియు పీఎం జన్మన్ పథకాల కింద నిర్మాణంలో ఉన్న 2021 గృహాలను ఆగస్టు 2026 నాటికి పూర్తి చేయడానికి మండలాల వారీగా నిర్దేశించిన లక్ష్యాలను అధికారులు తప్పనిసరిగా సాధించాలని పోలవరం జిల్లా కలెక్టర్ కె దినేష్ కుమార్ ఆదేశించారు. ఈ మేరకు ప్రత్యేక అధికారులకు, ఎంపీడీవోలు, హౌసింగ్ అధికారులు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, వార్డు అమెనిటీస్ సెక్రటరీలకు సర్క్యులర్ జారీ చేసినట్లు ఆయన తెలిపారు.
రాష్ట్రవ్యాప్తంగా 2.50 లక్షల గృహాల పూర్తి లక్ష్యానికి సంబంధించి ఏపీఎస్‌హెచ్‌సీఎల్ మేనేజింగ్ డైరెక్టర్ జారీ చేసిన ఆదేశాల మేరకు పోలవరం జిల్లాకు మొత్తం 3,199 గృహాల పూర్తి లక్ష్యాన్ని కేటాయించినట్లు తెలిపారు. ఇందులో పీఎంఏవై గ్రామీణ పథకం కింద 1,156 గృహాలు, పీఎం జన్మన్ పథకం కింద 2,043 గృహాలు ఉన్నాయని పేర్కొన్నారు.
పోలవరం జిల్లాలో మొత్తం 11,607 గృహాలు మంజూరుకాగా, అందులో 4,815 గృహాలు ఇప్పటికే పూర్తయ్యాయని తెలిపారు. ప్రస్తుతం 5,768 గృహాలు వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్నాయని వెల్లడించారు. వీటిలో బేస్‌మెంట్ బిలో లెవెల్ దశలో 1,846 గృహాలు, బేస్ లెవెల్ దశలో 1,272 గృహాలు, లింటెల్ లెవెల్ దశలో 2 గృహాలు, రూఫ్ లెవెల్ దశలో 2,648 గృహాలు ఉన్నాయని వివరించారు.
రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాల ప్రకారం ఆర్ఎల్ దశలో ఉన్న 646 గృహాలు, ఎల్ఎల్ దశలో ఉన్న 866 గృహాలు, బీఎల్ దశలో ఉన్న గృహాలలో 40 శాతం అంటే 689 గృహాలను పూర్తి చేయడం ద్వారా మొత్తం 2,201 గృహాలను ఆగస్టు 2026 నాటికి పూర్తి చేయాలని కలెక్టర్ దినేష్ కుమార్ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.
గ్రామపంచాయతీ, లేఅవుట్ వారీగా నెలవారీ లక్ష్యాలను నిర్ణయించి క్రమం తప్పకుండా సమీక్షలు నిర్వహించాలని జిల్లా క్షేత్ర స్థాయి అధికారులను ఆదేశించారు. హౌసింగ్, గ్రామీణాభివృద్ధి, గ్రామ వార్డు సచివాలయం తదితర సమన్వయ శాఖల అధికారులు , సిబ్బంది పరస్పర సమన్వయంతో పనిచేయాలని సూచించారు.
అదనపు ఆర్థిక సాయం పొందినా పనులు ప్రారంభించని లబ్ధిదారుల పై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. ఆప్షన్3 గృహాల నిర్మాణంపై లేబర్ ఏజెన్సీలతో నిరంతరం సమీక్షలు నిర్వహించాలని, పనితీరు సరిగా లేని అధికారులపై , సిబ్బంది పై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 2.50 లక్షల గృహాలలో జిల్లాకి నిర్దేశించిన 2021 గృహాలను ప్రారంభోత్సవానికి పోలవరం జిల్లా పూర్తి స్థాయిలో లక్ష్యాలను సాధించేలా ప్రతి అధికారి బాధ్యతాయుతంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ కె దినేష్ కుమార్ సూచించారు.

# గోకవరం క్లస్టర్ వన్ ఇన్చార్జ్, రాష్ట్ర టిడిపి కార్యదర్శి హాలోనేన్ కన్నబాబు

- **కొత్తపేట నియోజకవర్గం టిడిపి అబ్జర్వర్ గా బాధ్యతలు**

**గోకవరం (మనసులో మాట), మే 27 :**

గోకవరం క్లస్టర్ వన్ ఇన్చార్జ్, రాష్ట్ర టిడిపి కార్యదర్శి హాలోనేన్ కన్నబాబు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని కొత్తపేట నియోజకవర్గానికి టిడిపి అబ్జర్వర్ గా నియమితులయ్యారు. కేంద్ర పార్టీ ఆదేశాల మేరకు కన్నబాబు బాధ్యతలను స్వీకరించి కొత్తపేట శాసనసభ్యుడు బండారు సత్యానందరావు ను మర్యాదపరంగా కలిశారు. కొత్తపేట నియోజవర్గం లోని మహానాడు కార్యక్రమాలను కన్నబాబు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కన్నబాబు మాట్లాడుతూ తెలుగువాడు ఆత్మగౌరవం చాటిన పార్టీ తెలుగుదేశమేనని పేదవానికి కూడు, గూడు ,గుడ్డ నినాదంతో పార్టీ స్థాపించి అతి తక్కువ కాలంలోనే అధికారం చేపట్టిన ఘనత టిడిపికే దక్కుతుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారధ్యంలో రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి దిశగా ముందుకు సాగుతుందన్నారు. టిడిపి వర్కింగ్ ప్రెసిడెంట్ , మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో యువతకు ప్రపంచంలో ఎక్కడికి వెళ్లినా తెలుగువారికి ప్రత్యేక గుర్తింపు ఉండేలా కృషి చేస్తున్నారన్నారు. భవిష్యత్తును ముందుగా చూసే విజనరీ నాయకుడు చంద్రబాబు నాయుడని కన్నబాబు అన్నారు. జగ్గంపేట శాసనసభ్యుడు, టిటిడి బోర్డు మెంబర్, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్ సారధ్యంలో జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి పదంలో ముందుకు సాగుతుందన్నారు. వీరందరి నాయకత్వంలో పనిచేయడానికి ఎంతో గర్వంగా ఉందని కన్నబాబు తెలిపారు

## ప్రత్తిపాడు లో ఘనంగా ప్రారంభం అయిన టీ డి పి మహానాడు



**ప్రత్తిపాడు (మనసులో మాట) మే 27**

**కాకినాడ జిల్లా**

ప్రత్తిపాడు నియోజకవర్గంలోని మండలకేంద్రం అయిన ప్రత్తిపాడు గ్రామంలో బుధవారం తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మహానాడు పండుగలో స్థానిక నాయకులతో కలిసి క్లస్టర్ 6 క్లస్టర్ 5 లో గల తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించి తదుపరి నందమూరి తారక రామారావు విగ్రహానికి పూల మాల వేసి జ్యోతి ప్రజ్వలన చేసి మహానాడు కార్యక్రమాన్ని ప్రత్తిపాడు నియోజకవర్గ సీబీన్ ఆర్మీ కోఆర్డినేటర్ యాళ్ల జగదీష్ ప్రారంభించారు.రాష్ట్ర ఖాది గ్రామీణ పరిశ్రమల వైస్ చైర్మన్ కొమ్ముల కన్నబాబు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు అమరాది వెంకట్రావు క్లస్టర్ ఇంచార్జి టత వర్తి సుబ్బారావు పల్లా గోపి ఈ కార్యక్రమంలో కార్యకర్తలు, నాయకులు, తెలుగుదేశం పార్టీ అభిమానులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్, జాయింట్ కలెక్టర్

**రంపచోడవరం మనసులో మాట మే 27**

బక్రీద్ పండుగ సందర్భంగా పోలవరం జిల్లాలోని ముస్లిం సోదరులకు జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్, జిల్లా జాయింట్ కలెక్టర్ సురపాటి ప్రశాంత్ కుమార్ లు ఒక సంయుక్త ప్రకటన లో హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కె.దినేష్‌కుమార్ మాట్లాడుతూ బక్రీద్ పండుగ త్యాగం, సేవాభావం, సోదర భావానికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. ప్రజలందరూ ఆనందోత్సాహాల మధ్య పండుగను జరుపుకోవాలని ఆకాంక్షించారు. ముస్లిం సోదరులకు వారి కుటుంబ సభ్యులకు బక్రీద్ పండుగ సందర్భంగా శుభాకాంక్షలు తెలియ చేశారు.జిల్లా జాయింట్ కలెక్టర్ సురపాటి ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ బక్రీద్ పండుగ ప్రజల మధ్య ప్రేమ, సామరస్యాన్ని పెంపొందించే పర్వదినమని పేర్కొన్నారు. జిల్లాలోని ముస్లిం సోదరులు సుఖసంతోషాలతో పండుగను జరుపుకోవాలని ఆకాంక్షి0చారు.

## మండపేట తహశీల్దార్‌కు డిప్యూటీ కలెక్టర్‌గా పదోన్నతి...

**మండపేట (మనసులో మాట) మే 27**

మండపేట తహసీల్దార్ పి. తేజేశ్వరరావుకు డిప్యూటీ కలెక్టర్‌గా పదోన్నతి లభించింది. ఈ మేరకు ఉత్తర్వులు అందినట్లు తేజేశ్వరరావు తెలిపారు.

2013 లో కలెక్టరేట్‌లో సెక్షన్ సూపరింటెండెంట్‌గా ఉద్యోగం ప్రారంభించారు.

2014 తాళ్లపూడి, ముమ్మిడివరం మండలాల్లో తహసీల్దార్‌గా బాధ్యతలు నిర్వహించారు.2015 పుష్కరాల సమయంలో జిల్లా కలెక్టరేట్‌లో విధులు నిర్మించారు.201719లో చింతూరు తహసీల్దార్ గా పనిచేశారు.2019 ఎన్నికలు లో నూజివీడులో విధులు చేపట్టారు.2019 2024 వరకు రామచంద్రపురం తహసీల్దార్ గా పని చేశారు. 2024 ఎన్నికలు లో మచిలీపట్నంలో విధులు నిర్వహించారు.2024 ఆగస్టు నుండి మండపేట తహసీల్దార్‌గా విధులు నిర్వహిస్తూ ఇపుడు పదోన్నతి పొందారు.

# కరెంటు సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా కృషి చేస్తున్నాం

- **ఎమ్మెల్యే నల్లమిల్లి**

**అనపర్తి (మనసులో మాట),మే 27:**



అనపర్తి పంచాయతీ కార్యాలయంలో నాలుగు మండలాల ఎంపీడీఓలు,తహసీల్దార్లు, ఎలక్ట్రికల్ డి ఈఈ మరియు ఏ డి ఈ, నాలుగు మండలాల ఎలక్ట్రికల్ ఏ ఈ లు, ముఖ్య నాయకులతో సమావేశమై నియోజకవర్గంలో వేసవికాలం దృష్ట్యా త్రాగునీరు సరఫరాలో ఎటువంటి ఇబ్బంది రాకుండా చూడాలని, అదే విధంగా విద్యుత్ సరఫరాలో సమస్యలపై చర్చించి ముందస్తు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడుతూ,

ఇవాళ అనుకోని పరిస్థితుల్లో ఎన్నడూ లేని విధంగా రాష్ట్రంలో గాని, దేశంలో గాని అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదు అవుతా ఉన్నాయి. హీట్ వేవ్స్ మరి పెద్దగా భారతదేశంలో నమోదు అవుతా ఉన్నాయి, ఇటువంటి పరిస్థితుల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఒక అత్యవసర పరిస్థితిని కూడా ప్రకటించారు. అటువంటి నేపథ్యంలో ఇంత టెంపరేచర్స్ ఎక్స్పెక్ట్ చేయని పరిస్థితుల్లో, ఏదైతే విద్యుత్ సంస్థలు ఉన్నాయో విద్యుత్ సంస్థల మీద కూడా పూర్తిగా భారం పడతా ఉందని, వాళ్ళకి డిమాండ్ అండ్ సప్లై చాలా వ్యత్యాసం కనిపిస్తా ఉంది. మనం ఒక ఇంటికి ఒక సర్టెన్ లోడ్ కి పర్మిషన్ తీసుకోవడం అంతకన్నా ఎక్కువ మనం విద్యుత్ వినియోగిస్తున్న నేపథ్యంలో, ఇక్కడ ట్రాన్స్ఫర్మర్లు టపాసుల్లా పేలిపోతున్న పరిస్థితి చూస్తా ఉన్నాం. ఇటీవల కాలంలోనే మన నియోజకవర్గంలోనే పొలమూరు, చిననపాలమూరు గ్రామాలు కలిసి నాలుగు ట్రాన్స్ఫర్మర్లు ఫెయిల్ అవ్వడం జరిగింది. వాటిని రిప్లేస్ చేశారు. పెదపూడి మండలంలో ఏడు ట్రాన్స్ఫర్మర్లు ఫెయిల్ అవ్వడం జరిగింది, వాటిని రిప్లేస్ చేశారు. ఇంకా అనేక ప్రాంతాల్లో అనేక విధాలుగా రిప్లేస్ చేస్తున్నప్పటికీ కూడా, కండక్టర్స్ మెల్ట్ అయిపోతున్న పరిస్థితి, పెరిగిపోతున్న పరిస్థితి ఈ ట్రాన్స్ఫర్మర్ లో ఎండకి పేలిపోతున్న పరిస్థితి టపాసిలా పేలిపోతున్న పరిస్థితి ఏదైతే మనం ఏసీలు గాని ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు గాని,ఎలక్ట్రికల్ పరికరాలు గాని ఎక్కువ సంఖ్యలో వాడడం డిమాండ్ అండ్ సప్లై కి ఎక్కడా పొంతనలేకపోవడంతో విద్యుత్ శాఖ కూడా దీన్ని అంచనా వేయలేకపోతా ఉంది. ప్రతి సంవత్సరం ఒక 15% గ్రోత్ ఉంటదని ఒక అంచనాతో వేసవికాలంలో 15% గ్రోత్ ఉంటదని, ఒక అంచనాతో వాళ్ళు తయారైతే ఇవాళ 60% గ్రోత్ ఉంది. ఆ 60% గ్రోత్ ని తట్టుకోవడం కోసం రాత్రింబవళ్ళు విద్యుత్ శాఖ పని చేస్తా ఉంది, కూలీలు పని చేస్తా ఉన్నారు, అధికారులు పని చేస్తా ఉన్నారు. అయినప్పటికీ కూడా ఈ సమస్యని పూర్తి స్థాయిలో పరిష్కరించలేకపోయిన పరిస్థితి వచ్చింది. అందువల్ల వినియోగదారులు ప్రజలు ఈ విషయాన్ని ఈ వాస్తవ పరిస్థితిని అర్థం చేసుకోవాలని నేను కోరుతా ఉన్నా అన్నారు.

# తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు మహానాడు కార్యక్రమం ఒక ఉత్తేజం

- **మురారి క్లస్టర్ ఇంచార్జ్ వసంత్**

**గండేపల్లి (మనసులో మాట) మే 27:**



తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మహానాడు 2026 కార్యక్రమంలో భాగంగా గండేపల్లి మండలం మురారి గ్రామంలో క్లస్టర్ ఇన్చార్జి జాస్తి వసంత్ ఆధ్వర్యంలో డిజిటల్ మహానాడు అత్యంత వైభవంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా వసంత్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఎన్టీ రామారావు గారి పుట్టినరోజు సందర్భంగా మహానాడు నిర్వహించడం రాష్ట్రంలో టిడిపి కార్యకర్తలకు ఉత్సాహంతో ఉత్తేజం తో నిర్వహించబడుతుందని అన్నారు. ఈ కార్యక్రమానికి గండేపల్లి మండల పార్టీ అధ్యక్షులు పోతుల మోహన రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అదేవిధంగా తెలుగుదేశం రాష్ట్ర కార్యదర్శి కోర్పు లచ్చయ్య దొర జ్యోతి ప్రజ్వలన చేశారు. జెడ్ రాగం పేట క్లస్టర్ ఇంచార్జ్ అడబాల భాస్కరరావు ఆధ్వర్యంలో పరిణయ ఫంక్షన్ హాల్ లో డిజిటల్ మహానాడు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముందుగా టిడిపి వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఎల్ఈడీ స్క్రీన్ల పై డిజిటల్ మహానాడును వర్చువల్ గా వీక్షించారు. కార్యకర్తలు, నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సాహంగా కార్యక్రమాన్ని తిలకించారు.

ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు కందుల చిట్టిబాబు, సొసైటీ అధ్యక్షులు బాబ్జి, మరియు టిడిపి నాయకులు, క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్చార్జిలు,కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మహానాడు అంటే ఎప్పుడూ మహాజాతరే

- **కాకినాడ జిల్లా పార్లమెంటరీ అధ్యక్షుడు జ్యోతుల నవీన్**

**గోకవరం (మనసులో మాట), మే 27 :**



మహానాడు అంటే తెలుగు ప్రజల కు ఒక ప్రత్యేక పండుగని, అటువంటి మహానాడును ఎప్పుడూ మహా జాతరను తలపించే విధంగా తెలుగు ప్రజలు జరుపుకోవడం ఎంతో ఆనందదాయకమని కాకినాడ జిల్లా పార్లమెంటరీ అధ్యక్షుడు జ్యోతుల నవీన్ అన్నారు. బుధవారం గోకవరం మండలం కృష్ణున్నిపాలెం ఇన్‌చార్జ్ హాలోనెన్ ప్రశాంత్ కుమార్ (కన్నబాబు) సమక్షంలో గోపికృష్ణ ఫంక్షన్ హాల్ లో,

రంపయర్రంపాలెంలో ఇన్‌చార్జ్ ఉంగరాల రాము సమక్షంలో గోకవరంలోని ధరణి ఫంక్షన్ హాల్ లో, కామరాజుపేటలో ఇన్‌చార్జ్ అడపా భరత్ కుమార్ సమక్షంలో కొత్తపల్లిలోని శ్రీ బాలాజీ ఫంక్షన్ హాల్ లో మహానాడు వేడుకలు జరిగాయి. కృష్ణునిపాలెంలో క్లస్టర్ ఇంచార్జ్, రాష్ట్ర కార్యదర్శి కన్నబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన మహానాడు వేడుకలలో జ్యోతుల నవీన్ ప్రత్యేక అతిథిగా పాల్గొని ఎన్టీఆర్ కు పూల మాలలతో ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ మహానాడు సరికొత్తగా హైబ్రిడ్ విధానంలో అత్యంత వైభవంగా సాంకేతికతను జోడించి డిజిటల్ పద్ధతిలో కోట్లాదిమందిని ఏకం చేస్తూ నిర్వహించడం ఎంతో గొప్ప విషయమన్నారు. ఆఫ్ లైన్ లో అయినా, ఆన్ లైన్ లో అయినా మహానాడు ఎప్పుడూ మహా మాస్ జాతరేనని నవీన్ అన్నారు. తెలుగుదేశంలో ప్రతి కార్యకర్త నాయకుడేనని నవీన్ అన్నారు. గతంలో వైసిపి ప్రభుత్వంలో జగ్గంపేట నియోజవర్గం అభివృద్ధికి నోచుకోలేదని ప్రస్తుత శాసనసభ్యుడు జ్యోతుల నెహ్రూ అమరావతిలో ప్రతి ఆఫీసు చుట్టూ తిరుగుతూ నిధులు మంజూరు అయ్యేవిధంగా రాత్రనకా పగలనకా శ్రమిస్తుంటే , కొంతమంది ఓర్వలేక అవాకులు చవాకులు పేలుతున్నారని, అది మంచి పద్ధతి కాదని, ప్రజలు అన్ని గమనిస్తున్నారని నవీన్ అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్రస్థాయి, జిల్లా స్థాయి, నియోజవర్గ స్థాయి నాయకులు, మహిళలు పాల్గొన్నారు

మనసులో మాట

# ఐలెండ్లో డిజిటల్ మహానాడు విజయవంతం

- అధిక సంఖ్యలో హాజరైనపార్టీ శ్రేణులు

**ఐ.పోలవరం,( మనసులో మాట)మే 27:**

తెలుగుదేశం పార్టీకి మహానాడే పెద్ద పసుపు పండుగని తెలుగుజాతి ఆత్మగౌరవ వేడుకని 44 వసంతాల మహోత్సవ సంబరం అని ప్రభుత్వ విప్, ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు (బుచ్చిబాబు) అన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రగతి సాధన మన నినాదంగా తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులందరూ క్లస్టర్ హైబ్రిడ్ విధానంలో జరిగే మహానాడులో పాల్గొని విజయవంతం చేయడం ఎంతో సంతోషించదగ్గ విశేషమని కోనసీమ జిల్లా టిడిపి అధ్యక్షులు గుత్తుల సాయి మాట్లాడుతూ 2026 మహానాడుతో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో రాష్ట్రంలో మరో ప్రభంజనం టిడిపి సృష్టించడం ఖాయమన్నారు. బుధవారం మురమళ్ళ, కే.కే పాలెం గ్రామాల్లో క్లస్టర్ ఇన్చార్జులు సాగిరాజు సూరిబాబు రాజు, వనచర్ల వెంకటేశ్వరరావు పార్టీ శ్రేణులు ఆధ్వర్యంలో హైబ్రిడ్ విధానంలో జరుగుతున్న మహానాడును ఎమ్మెల్యే బుచ్చిబాబు, జిల్లా టిడిపి అధ్యక్షులు గుత్తుల సాయి లాంఛనంగా ప్రారంభించారు. తొలిత మురమళ్ళ వాసవి కన్యకా పరమేశ్వరి కళ్యాణ మండపం వద్ద ఏర్పాటుచేసిన టిడిపి వ్యవస్థాపక అధ్యక్షుడు దివంగత ఎన్టీఆర్ చిత్రపటానికి పార్టీ శ్రేణులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం టిడిపి పార్టీ పతాకాన్ని ఎమ్మెల్యే బుచ్చిబాబుచే ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలుగుజాతి ఆత్మగౌరవ వేడుకను ప్రతి ఒక్కరూ గౌరవించాలని ఆయన కోరారు.



టిడిపి కేంద్ర కార్యాలయం నుండి రాష్ట్రవ్యాప్తంగా క్లస్టర్లో జరిగే హైబ్రిడ్ విధానంలో జరుగుతున్న మహానాడును, పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు, కార్యనిర్వహక అధ్యక్షులు మంత్రి లోకేష్ పార్టీ శ్రేణులు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన స్క్రీన్లపై ఆసక్తిగా వీక్షించారు. లోకేష్ ప్రసంగం ఆద్యంతం పార్టీ శ్రేణుల్ని ఎంతగానో ఆకట్టుకుంది. లోకేష్ పార్టీ కేంద్ర కార్యాలయం నుండి మాట్లాడుతున్నప్పుడు డిజిటల్ స్క్రీన్ లకు పార్టీ శ్రేణులు అతుక్కుపోయేలా అయ్యారు. నవ చైతన్యానికి వారధి.. నవయుగ నాయకత్వ సారథి యువగళం పాదయాత్రతో ప్రజాక్షేత్రంలో నిలబడి తనకు తాను మార్చుకుని నిరంకుసోత్వాన్ని ఎదిరించి నేడు ఐ.టి హెచ్ఆర్డి మంత్రిగా నారా లోకేష్ రాష్ట్రాన్ని కి గ్లోబల్ లీడర్ గా నేర్పుతూ అహర్నిశలు శ్రమిస్తున్నారని మండల టిడిపి అధ్యక్షులు సాగిరాజు సూరిబాబు రాజు మాజీ అధ్యక్షులు రాయపురెడ్డి నీలకంటేశ్వర రావు, క్లస్టర్ ఇంచార్జ్ వనచర్ల వెంకటేశ్వరరావులు ప్రసంశించారు. ఐ పోలవరం మండలంలో క్లస్టర్ లైన మురమళ్ళ, కే.కేపాలెం లో జరిగిన మహానాడు వేడుకకు అంబరాన్ని అంటే లా 44వ వసంతాల మహోత్సవాన్ని టిడిపి కార్యకర్తలు నాయకులు జరుపుకున్నారు. రాష్ట్ర మంత్రి యువనేత లోకేష్ ప్రసంగం డిజిటల్ స్క్రీన్ లపై వీక్షిస్తున్న పార్టీ క్యాడర్కు ఎంతో ఉత్సాహం ఇచ్చింది. కార్యకర్త అధినేత గా పిలుపునిచ్చిన లోకేష్ ప్రసంగానికి పార్టీ శ్రేణులు హర్షధ్వనాలు మిన్ను ముట్టాయి. ప్రతి కార్యకర్త ను ఆదుకుంటామని స్థానిక సంస్థల ఎన్నికల నుండి సార్వత్రిక ఎన్నికల వరకు కష్టపడటం ఎంతో అభినందనీయమని లోకేష్ ప్రశంసించారు. మనమంతా పెద్ద కుటుంబం అని అది తెలుగుదేశం పార్టీ కుటుంబాన్ని భరోసా ఇవ్వడం పార్టీ శ్రేణుల్లో అనూహ్యమైన రీతిలో జోష్ నింపింది. డిజిటల్ వేదికగా జరుగుతున్న మహానాడుకు ముమ్మిడివరం నియోజకవర్గం లో కార్యకర్తలు ఫిదా అయ్యారు. అంబరాన్ని అంటిన మహానాడు సంబరాల్లో తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులందరూ పాల్గొన్నారు. జై తెలుగుదేశం జై జై తెలుగుదేశం చంద్రబాబు లోకేష్ నాయకత్వాన్ని సమర్థిస్తూ పార్టీ శ్రేణులు కార్యకర్తలు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చెల్లి వివేకానంద, టిడిపి సీనియర్ నాయకులు ముదునూరీ రామలింగరాజు, ఏలూరు సూర్యనారాయణమూర్తి, జంపన భీమరాజు, జంపన రామభద్ర రాజు, రాయప్ రెడ్డి నీలకంఠేశ్వరరావు, జిల్లా పార్టీ అధికార



ప్రతినిధి సాకాశితాదేవి, దూలిపూడి రాంబాబు, పెనుమత్స శరత్ రాజు, ఉద్దిస బుజ్జి, ఆకుల సత్తిబాబు, గాదిరాజు బుచ్చి కృష్ణంరాజు, ఆలయ చైర్మన్ దాట్ల రామకృష్ణంరాజు, మాజీ చైర్మన్ కటారి నాని, నడింపల్లి పని, బొంతు ప్రసాద్, మద్ది రెడ్డి కుమార్, గ్రామ కమిటీ టిడిపి అధ్యక్షులు గంజా శ్రీను, సొసైటీ అధ్యక్షులు పలివెల త్రినాధరావు, నంబూరు సీతారామరాజు, బొంతు శ్రీరాములు, వి ఎస్ మూర్తి, ఎదురులంక సొసైటీ అధ్యక్షులు ముదునూరి శ్రీనివాసరాజు, వాసు రాజు, గోడి శేఖర్, చిలువూరీ సుబ్బరాజు, గాదిరాజు విశ్వనాథరాజు, వీర సత్య కుమారి, చిక్కాల శ్రీనివాస్, పెంటా రవికుమార్, లంకలపల్లి మునిరాజు, కడియం వెంకటేశ్వర రావు, వనచర్ల వెంకటేశ్వరరావు, గాదిరాజు రామకృష్ణంరాజు, గిరి పార్టీ క్యాడర్ అధిక సంఖ్యలో పాల్గొన్నారు. డిజిటల్ మహానాడు జరిగే ప్రతి క్లస్టర్ కు ఎమ్మెల్యే బుచ్చిబాబు వెళ్లి పార్టీ శ్రేణులను ఉత్సాహపరిచారు. పార్టీ పతాకాలను ఆవిష్కరించి ఎన్టీఆర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. తెలుగు జాతికి అంతర్జాతీయ స్థాయి గుర్తింపు తెచ్చిన నాయకుడు దివంగత ఎన్టీఆర్ అని ఆయన అభివర్ణించారు.

## పద్మని ఏకాదశి పూజలు....



- స్వామి వారి కల్యాణం

**మండపేట (మనసులో మాట ) మే 27**

శుక్ల పక్ష ఏకాదశిని పద్మని ఏకాదశి సందర్భంగా మండపేట శ్రీదేవి భూదేవి సమేత వేంకటేశ్వర స్వామి ఆలయంలో స్వామి వారి కళ్యాణం,విశేష పూజలు నిర్వహించారు. కార్యనిర్వహణ అధికారి శ్రీనివాసరావు, ధర్మకర్తల చైర్మన్ వాకచర్ల వీర వెంకట సత్యనారాయణగుప్తా, ఆధ్వర్యంలో కళ్యాణం విశేష పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు పి.ఎన్.ఆచార్యులు,రఘు ఆధ్వర్యంలో స్వామి వారి కళ్యాణం నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ సీనియర్ నాయకులు కోన సత్యనారాయణ ఆయన సతీమణి ఆలయ ధర్మకర్త కోన ఉషాకుమారి లు విశేష పూజలు నిర్వహించారు. వాకచర్ల శౌర్యగుప్తా స్వామివారికి గ్రామసేవల్లో ఉపయోగించే ఇత్తడవి 2 కాగడాలు, 1నూనెపోసె సిద్ది ఆలయ ఈవోకు అందజేసారు. అనంతరం విచ్చేసిన భక్తులకు తీర్ద ప్రసాదాలు అందజేశారు. ఆలయ ధర్మకర్తలు,గుమస్తా సురేంద్ర భక్తులు పాల్గొన్నారు.

## ఆలయానికి భారీ శిలలు..పరిశీలించిన ప్రభుత్వ విప్

**ఐ.పోలవరం,( మనసులో మాట)మే 27:**

మురమళ్ల శ్రీ భద్రకాళి సమేత శ్రీ వీరేశ్వర స్వామి వారి ఆలయ పునః నిర్మాణం కి సంభందించిన భారీ శిలలు (రాతి స్తంభాలు) మురమళ్ల కు చేరుకున్నాయి. వీటిని ముమ్మిడివరం శాసన సభ్యులు, ప్రభుత్వ విప్ దాట్ల సుబ్బరాజు బుధవారం పరిశీలించారు. శాసన సభ్యులు పర్యవేక్షణలో ఆలయ నిర్మాణం పనులు వేగవంతంగా జరుగుతున్న విషయం తెలిసిందే. ఆలయ పునర్ నిర్మాణానికి అధిక సంఖ్యలో విరాళాలు అందించేందుకు దాతృత్వం గల దాతలు ముందుకు వస్తున్నారు. ఈ ఆలయాన్ని పూర్తిగా రాతి కట్టడంతో నిర్మిస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు. వీరి వెంట చైర్మన్ దాట్ల రామ కృష్ణంరాజు, మాజీ చైర్మన్ కటారి నాని,అసిస్టెంట్ కమీషనర్ వి. సత్యనారాయణ, సూపర్డెంట్ కటారి శ్రీనివాసరాజు ,అర్చకులు బ్రహ్మశ్రీ యనమండ్ర సత్య సీతారామ శర్మ, ఆలయ స్వస్తివాజకులు నాగ భట్ల రవి ప్రసాద్ శర్మ, తదితరులు పాల్గొన్నారు. అయితే ఆలయ ఇంజనీరింగ్ ఈ . ఈ దుర్గేష్, డి .ఈ.ఈ విజయ్ కుమార్ పర్యవేక్షణ కొరబడిందని భక్తులు చెప్పుకుంటున్నారు.

# పండుగ వాతావరణంలో మహానాడు వేడుకలు: లక్ష్మీదేవి వర్మ

- •పిఠాపురం నియోజకవర్గంలో ప్రత్యక్ష ప్రసారాల కోసం 10 భారీ ఎల్ఈడీ స్క్రీన్ల ఏర్పాటు

**పిఠాపురం, (మనసులో మాట) మే 27:**

మహానాడు వేడుకలు ప్రతి గ్రామంలోనూ సంక్రాంతి పండుగ వాతావరణాన్ని తలపిస్తున్నాయని పిఠాపురం నియోజకవర్గ మాజీ శాసనసభ్యుడు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎస్.వి.ఎస్.ఎన్. వర్మ భార్య లక్ష్మీదేవి వర్మ అన్నారు.



మహానాడు వేడుకల సందర్భంగా బుధవారం ఆమె స్థానిక తెలుగుదేశం కార్యాలయంలో మహానాడు వేడుకల్లో పాల్గొన్నారు . మొదటిగా పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారకరామారావు విగ్రహానికి పార్టీ శ్రేణులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ కార్యాలయం ఆవరణలో తెలుగుదేశం జెండాను ఆవిష్కరించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. గౌరవ నందమూరి తారకరామారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీని ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ ఆధ్వర్యంలో సమర్ధవంతంగా ముందుకు తీసుకువెళ్తున్నారని కొనియాడారు.పిఠాపురం నియోజకవర్గంలోని పలు ప్రాంతాలలో నిర్వహిస్తున్న మహానాడు కార్యక్రమాలను ప్రజలు, అభిమానులు ప్రత్యక్షంగా వీక్షించేందుకు వీలుగా నియోజకవర్గ వ్యాప్తంగా మొత్తం 10 భారీ ఎల్ఈడీ స్క్రీన్లను ఏర్పాటు చేసినట్లు లక్ష్మీదేవి వర్మ వెల్లడించారు. ఆయా కేంద్రాల వద్ద పార్టీ శ్రేణులు, అభిమానులు భారీ సంఖ్యలో హాజరై



మహానాడు సభా విశేషాలను ఉత్సాహంగా వీక్షిస్తున్నారని తెలిపారు. తెలుగుదేశం పార్టీ సిద్ధాంతాలను, అభివృద్ధి లక్ష్యాలను ప్రజల్లోకి మరింత బలంగా చేరవేయడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యమన్నారు. పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చొరవతో ఈ కార్యక్రమాలు మరింత దిగ్విజయంగా సాగుతున్నాయని పేర్కొన్నారు. ఈ వేడుకలలో ఎస్ వి ఎస్ ఎన్ వర్మ తనయుడు గిరీష్ వర్మ సహా నియోజకవర్గ పరిధిలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# 18 సంవత్సరాల నుండి ఉన్న ప్రతి ఒక్కరు ఆన్లైన్లో ఓటర్ కార్డు కి దరఖాస్తు చేసుకోవచ్చు

- **జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్**

**రంపచోడవరం, (మనసులో మాట )మే 27**

గంగవరం పోలవరం జిల్లాలో 18 సంవత్సరాలు నిండిన యువతి యువకులు ఓటర్ కార్డుకు దరఖాస్తులు సమర్పించుకోవాలని పోలవరం జిల్లా కలెక్టర్ కె.దినేష్ కుమార్ పేర్కొన్నారు.



బుధవారం గంగవరం మండలం లక్కొండ గ్రామంలోని ఓటర్ ఎలక్ట్రాల్ మ్యాపింగ్ ఏ విధంగా చేయుచున్నది పోలవరం జిల్లా కలెక్టర్ కె.దినేష్ కుమార్ ఇంటింటికి వెళ్లి పరిశీలించారు.ఈ సందర్భంగా పోలవరం జిల్లా కలెక్టర్ కె.దినేష్ కుమార్ మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన యువతి యువకులు ఎప్పుడు ఎన్నికలు జరిగినా ఓటు హక్కు వినియోగించుకొనే విధంగా ఓటర్ కార్డులకు ఆన్లైన్లో గాని, మాన్యువల్ లో గాని దరఖాస్తులు చేసుకోవచ్చని ఆయన అన్నారు. 2022 సంవత్సరంలో ఐ ఆర్ మ్యాపింగ్ కు సంబంధించిన ఓటర్ కార్డు విధివిధానాలను ఏ విధంగా చేయుచున్నది ఆయన పరిశీలించారు.ఓటర్ కార్డులలో పేర్లు తప్పులు అదేవిధంగా ఫోటోలు సరిగ్గా లేని వాటిని దరఖాస్తులు ద్వారా సమర్పించిన యెడల తప్పులు సరి చేసుకోవచ్చని ఆయన అన్నారు. పోలవరం జిల్లాలోని ప్రతి గ్రామంలో మరణించిన వారి వివరాలు సర్వే ద్వారా సేకరించి ఆయా గ్రామాలకు సంబంధించిన వారితో సంప్రదించి ఓటర్ లిస్ట్ ల నుండి తొలగించే విధంగా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు. ఓటర్ మ్యాపింగ్ కార్యక్రమాన్ని అధికారులు సిబ్బంది పారదర్శకముగా వేగవంతంగా నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు.పోలవరం జిల్లాలోని ప్రతి గ్రామంలో బి ఎల్ ఓ లు ఇంటింటికి వెళ్లి ప్రతి ఓటర్ వివరాలను సరి చూసి నమోదు చేయాలని ఆయన అన్నారు. ఓటర్ కార్డు ఉన్న ప్రతి వ్యక్తి ఓటు హక్కు కోల్పోకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. ప్రతి ఓటరుకు ఎన్నికల ప్రక్రియ పై అవగాహన కల్పించాలని ఆయన అన్నారు. ఎన్నికల కమిషన్ వారి ఆదేశాల మేరకు ఓటర్ మ్యాపింగ్ ప్రక్రియను నిర్ణీత గడువు లోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు.
అదేవిదంగా ఈ ప్రాంతంలోనీ మీసేవ ద్వారా వివిధ రకాలైన సేవలు ఏ విధంగా ప్రజలకు అందించుచున్నది మీసేవ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ వారు పరిశీలించారు. జిల్లా కలెక్టర్ వారి వెంట జిల్లా రెవెన్యూ అధికారి పి.అంబేద్కర్, తాసిల్దార్ సిహెచ్.శ్రీనివాసరావు ,ఎంపీడీవో లక్ష్మణరావు,ఎలక్షన్ డిప్యూటీ తాసిల్దార్ సునీత తదితరులు పాల్గొన్నారు.

# ఏలేశ్వరం లో ఘనంగా అర్బన్ టీ డి పి మహానాడు



**ఏలేశ్వరం (మనసులో మాట) మే 27**

**కాకినాడ జిల్లా**

ప్రత్తిపాడు నియోజకవర్గం ఏలేశ్వరం మండలం, ఏలేశ్వరం నగర పంచాయితీలో బుధవారం తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకం గా నిర్వహిస్తున్న మహానాడు పండుగలో స్థానిక నాయకులతో కలిసి లారీ యూనియన్ కళ్యాణ మండపం వద్ద క్లస్టర్ నెంబర్ 3 వద్ద తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించి తదుపరి అన్న నందమూరి తారక రామారావు విగ్రహానికి జ్యోతిప్రజ్వలన చేసి మహానాడు కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ ఈ కార్యక్రమంలో కార్యకర్తలు, నాయకులు, తెలుగుదేశం పార్టీ అభిమానులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## మహిళలకు భద్రత గౌరవం కల్పించింది టిడిపి

- **తుని ఎమ్మెల్యే యనమల దివ్య**

**తుని (మనసులో మాట)మే 27.**

మహిళలకు భద్రత గౌరవం అనేది తెలుగుదేశం పార్టీ నుండే వచ్చిందని తుని ఎమ్మెల్యే యనమల దివ్య మహానాడు వేదిక మహిళా సాధికారత పై ప్రసంగిస్తూ తెలియజేశారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి ఇప్పటివరకు మహిళల అభ్యున్నతికి ఎన్నో పథకాలు ప్రవేశ పెట్టారని అన్నారు. రాష్ట్రంలో స్వయం ఉపాధి పొందుతూ కుటుంబాలను ముందుకు తీసుకెళుతున్నారని వారికి ధైర్యాన్ని కల్పించింది తెలుగు దేశం పార్టీ అని తెలియజేశారు.టెక్నాలజీ అంటే పబ్జి గేమ్ ఆడటం కాదని టెక్నాలజీ అంటే రాష్ట్రాన్ని సాంకేతికంగా ముందుకు తీసుకెళ్లడం అని అవకాశాలు అందిపుచ్చుకొని యువతకు ఉద్యోగాలు కల్పించాలని అన్నారు. మంత్రి నారా లోకేష్ టెక్నాలజీ పరంగా రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తున్నారని ఈ సందర్భంగా ఎమ్మెల్యే దివ్య తెలియజేశారు.

# నీట్ నిర్వహణ బాధ్యతను ఆయా రాష్ట్రలకు అప్పగించాలి

- **ఆంధ్రప్రదేశ్ రైతు-కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల**

**గోకవరం (మనసులో మాట), మే 27 :**

నీట్ పేపర్ లీకేజికి కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించి సంబంధిత శాఖ మంత్రిని తొలిగించాలని ఆంధ్రప్రదేశ్ రైతుకూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు డిమాండ్ చేశారు. బుధవారం గోకవరం మండలం శివరామపట్నం గ్రామంలో ఆంధ్రప్రదేశ్ రైతుకూలీ సంఘం ఆద్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా కర్నాకుల




మాట్లాడుతూ గతంలో కూడా అనేక మార్లు పేపర్ లీకేజ్ అవ్వడం వల్ల వందలాది మంది విద్యార్థులు ఆత్మహత్య చేసుకున్న ఎన్ డి ఏ కేంద్ర ప్రభుత్వానికి చీమ కుట్టినట్టు కూడా లేదని ఆయన విమర్శించారు.ఉజ్వల భవిష్యత్తు దృష్టిలో పెట్టుకుని లక్షలాది మంది విద్యార్థులు రాత్రింబవళ్ళు కష్టపడి పరీక్ష రాయాగా ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల 2026 పేపర్ లీక్ అయ్యి విద్యార్థులను మానసికంగా కృంగదీయడమే కాకుండా పదిఅయిదు మంది విద్యార్థుల ఆత్మహత్యలకు కారణమైనా కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించి సంబందిత శాఖ మంత్రిని తొలగించి, నీట్ పరీక్ష నిర్వహణ బాధ్యత నుండి ఎన్ టి ఏ ను తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే నీట్ పరీక్షను ఆయా రాష్ట్ర ప్రభుత్వాలకు నిర్వహణ బాధ్యతలు ఇవ్వాలని . ఆత్మహత్య చేసుకున్న విద్యార్థుల కుటుంబాలను ఆదుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో దేశ వ్యాప్తంగా ఉద్యమాలు ఉదృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బి.రమేష్, రాష్ట్ర కన్వీనర్ కడితి సతీష్, గ్రామస్థులు జీయన్న, అర్జున్, పెద్ద తదితరులు పాల్గొన్నారు

# ఆలయ పునర్నిర్మాణ కరపత్రాలు ఆవిష్కరణ

**ఐ పోలవరం. ( మనసులో మాట) మే 27:**

మురమళ్లలో నిత్య కల్యాణం పచ్చతోరణంగా విరాజిల్లుతున్న మురమళ్ల శ్రీ భద్రకాళి సమేత శ్రీ వీరేశ్వర స్వామి వారి ఆలయ పునః నిర్మాణానికి సంబంధించి కర పత్రాన్ని బుధవారం స్థానిక శాసన సభ్యులు, ప్రభుత్వ విప్ దాట్ల సుబ్బరాజు ఆవిష్కరించారు. సుమారు 14 కోట్ల రూపాయల వ్యయంతో ఆలయాన్ని రాతి కట్టడంతో నిర్మిస్తున్న విషయం తెలిసిందే. ఈసందర్భంగా శాసన సభ్యులు మాట్లాడారు దైవ కార్యక్రమంలో ఇతోధికంగా విరాళాలు అందించేందుకు దాతలు ముందుకు రావాలని కోరారు. ఇప్పటివరకు రు 57 లక్షల 10 వేల 451 నిర్మాణం నిమిత్తం విరాళాల రూపంలో వచ్చినట్లు పేర్కొన్నారు. పనులు వేగవంతం జరుగుతున్నాయన్నారు. బేస్ మెంట్



స్థాయి పనులు జరుగుతున్నాయని నిర్మాణానికి సంబంధించి భారీ శిలలు మురమళ్ల కు చేరుకొన్నట్లు తెలిపారు. 1 లక్ష లేదా ఆపై విరాళాలు అందించే దాతల పేరు శిలాఫలకం పై వేయనున్నట్లు తెలిపారు.
అసిస్టెంట్ కమీషనర్ వి. సత్యనారాయణ మాట్లాడుతూ శ్రీ స్వామి వారి ఆలయం భారీ వర్షాలకు తరచు ముంపునకు గురిఅవుతొందని దేవాదాయశాఖ ఉన్నతాధికారుల ఆదేశాలు మేరకు పునః నిర్మాణం చేపడుతున్నట్లు పేర్కొన్నారు. నిర్మాణ ఆవశ్యకత శాసన సభ్యుల చొరవతో ప్రభుత్వం నుండి కొంత వరకు నిధులు మంజూరు, శంఖు స్థాపన, నూతన ఆలయ నమూనా, భక్తుల సహకారాన్ని కోరుతూ కర పత్రాన్ని ముద్రించినట్లు తెలిపారు. కార్యక్రమంలో చైర్మన్ దాట్ల రామ కృష్ణం రాజు, అర్చకులు. యనమంద్ర సుబ్బారావు, యనమంద్ర సత్య సీతారామ శర్మ, పేటేటి శ్యామల కుమార్, నాగాభట్ల రామకృష్ణ మూర్తి, గంటి సుబ్రహ్మణ్య శాస్త్రి, పర్యవేక్షణ అధికారి కఠారి శ్రీనివాస రాజు, ధర్మకర్తల మండలి సభ్యులు, ధార్మిక, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## చింతూరులో అత్యంత ఘనంగా మహానాడు రికార్డు స్థాయిలో తరలివచ్చిన కార్యకర్తలు



- జేకే ట్రస్ట్ ఆవరణలో డిజిటల్ స్క్రీన్‌పై ప్రత్యక్ష ప్రసారం

**రంపచోడవరం(మనసులో మాట) మే 27**

పోలవరం జిల్లా రంపచోదవరం నియోజకవర్గం చింతూరు తెలుగుదేశం పార్టీ నాయకుల ఆధ్వర్యంలో మహానాడు కార్యక్రమం అత్యంత వైభవంగా బుధవారం ఘనంగా నిర్వహించారు. చింతూరు మండల పార్టీ అధ్యక్షుడు ఎండి జమాల్ ఖాన్ ఆధ్వర్యంలో క్లస్టర్ ఇంచార్జ్ ఓ నర్సింహారావు నిమ్మలగూడెంలోని జెకె (జేకే ) ట్రస్ట్ ఆవరణలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ మహానాడు మహోత్సవానికి మండలం లోని అన్ని గ్రామాల నుండి రికార్డు స్థాయిలో సుమారు 650 మందికి పైగా పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా తరలివచ్చారు. కార్యక్రమానికి విచ్చేసిన కార్యకర్తలకు డిజిటల్ పద్ధతిలో ఆన్‌లైన్ హాజరు నమోదు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన పెద్ద డిజిటల్ స్క్రీన్‌పై మహానాడు ఆన్‌లైన్ ప్రత్యక్ష ప్రసారాలను, అధినాయకత్వ ప్రసంగాలను నాయకులు, కార్యకర్తలు ఎంతో శ్రద్ధగా వీక్షించి, విన్నారు. కార్యకర్తల భారీ రాకతో ఆడిటోరియం ప్రాంగణమంతా కిక్కిరిసి పోయింది.

కార్యక్రమానికి విచ్చేసిన కార్యకర్తలకు ఉదయం నుండి ఎండ తీవ్రత దృష్ట్యా దాహార్తి ని తీర్చడానికి నిరంతరాయంగా మజ్జిగ పంపిణీ చేశారు. అనంతరం మధ్యాహ్నం భోజన విరామ సమయంలో హాజరైన ప్రతి ఒక్కరికీ ఘనంగా తేనెటివిందు, భోజన వసతి సౌకర్యాలు కల్పించారు.

ఈ మహానాడు కార్యక్రమంలో చింతూరు మాజీ మండల అధ్యక్షుడు చింతూరు మండల ముఖ్య నాయకులు, మహిళా నాయకురాళ్లు, వివిధ గ్రామాల ప్రతినిధులు మరియు భారీ సంఖ్యలో తెలుగుదేశం పార్టీ యూనిట్ ఇంచార్జిలు,బూత్ ఇంచార్జిలు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు

# బక్రీద్ పవిత్ర పర్వదినం

- ఎస్పీ నరసింహ కిశోర్



**రాజమహేంద్రవరం (మనసులో మాట), మే 27:**

బక్రీద్ పండుగను మతసామరస్యంతో, శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని తూర్పు గోదావరి జిల్లా ఎస్పీ డీ నరసింహ కిషోర్ అన్నారు. బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకుని ముస్లిం మత పెద్దలకు, ముస్లిం సోదర సోదరీమణులకు జిల్లా ప్రజలకు ఎస్పీ హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు. బక్రీద్ పండుగను శాంతి, సౌభ్రాతృత్వం, మతసామరస్యానికి ప్రతీకగా ప్రతి ఒక్కరూ ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఎస్పీ డీ నరసింహ కిషోర్ పిలుపునిచ్చారు. పండుగ సందర్భంగా జిల్లాలోని మసీదులు, ఈద్గాల వద్ద పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని పోలీసు అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. ప్రజలంతా పరస్పర గౌరవం, సోదరభావంతో పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఎస్పీ నరసింహ కిశోర్ ఆకాంక్షించారు.

# రోడ్డు ప్రమాద బాధితులకు డిప్యూటీ సీఎం భరోసా

- క్షతగాత్రుల పట్ల జనసేన ఉదారత
- మృతులకు పవన్ కళ్యాణ్ నివాళులు
- బాధితులను పరామర్శించిన ఫైవ్ మ్యాన్ కమిటీ సభ్యులు





**పిఠాపురం (మనసులో మాట) మే 27:**

కాకినాడ సమీపంలోని మట్లపాలెం నుండి సామర్లకోట వస్తున్న ఒక ఆటో లారీలు సామర్లకోట వంతెన సమీపంలో ఢీ కొట్టుకున్న ఘటనలో ఇద్దరు మృతి చెందారు. ఈ ఘోర రోడ్డు ప్రమాదంలో గంపల చిట్టమ్మ అనే మహిళ అక్కడికక్కడే మృతి చెందింది. తీవ్రంగా గాయపడిన ఆటో డ్రైవర్ వెరిపల్లి ప్రేమ్ కుమార్‌ను ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మరణించాడు. ప్రమాద సమయంలో ఆటోలో ఉన్న వీరంతా చేపల వ్యాపారం కోసం ప్రయాణిస్తున్నట్లు సమాచారం అందింది. ఈ ప్రమాదంలో చనిపోయిన వారిద్దరే కాకుండా మరో నలుగురు మహిళలు తీవ్ర గాయాలతో కాకినాడ ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో (జీజీహెచ్) చికిత్స పొందుతున్నారు. వీరిలో ఇద్దరు మహిళల పరిస్థితి ప్రస్తుతం అత్యంత విషమంగా ఉన్నట్లు సమాచారం.ఈ ప్రమాదంపై ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాద బాధితులకు,మృతుల కుటుంబాలకు ప్రభుత్వం పార్టీ పరంగా అన్ని విధాలా అండగా ఉంటామని ఉప ముఖ్యమంత్రి కార్యాలయం విడుదల చేసిన ప్రకటనలో హామీ ఇచ్చారు.

మరణించిన వారికి పవన్ కళ్యాణ్ నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులకు తన గాఢ సానుభూతిని తెలియజేశారు.

క్షతగాత్రులకు అత్యంత మెరుగైన వైద్య సేవలు అందించాలని డిప్యూటీ సీఎం అధికారులను ఆదేశించారు

**20 వేలరూపాయలు ఆర్థిక సాయం అందజేసిన జ్యోతుల శ్రీనివాస్**

:డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ఫైవ్ మ్యాన్ కమిటీ సభ్యుడు డాక్టర్ జ్యోతుల శ్రీనివాస్ కాకినాడ ఆసుపత్రిలో ఉన్న బాధితులను పరామర్శించారు. ఈ ప్రమాదంలో మరణించిన గంపల చిట్టమ్మ, వెరిపల్లి ప్రేమ్ కుమార్ కుటుంబ సభ్యులకు తక్షణ సహాయంగా, మట్టి ఖర్చుల నిమిత్తం ఒక్కొక్కరికి రూ. 20 వేల చొప్పున ఆర్థిక సాయాన్ని జ్యోతుల శ్రీనివాస్ అందజేశారు. బాధితులను అన్ని విధాలా ఆదుకుంటామని స్పష్టం చేశారు.అంత్యక్రియల్లో

**పాల్గొన్న ఓదూరి కిషోర్ -ఆసుపత్రిలో రావు అక్షయ్**

**బాబు పరామర్శ**

:మరోవైపు ఫైవ్ మ్యాన్ కమిటీ సభ్యుడు ఓదూరి కిషోర్ ప్రమాదంలో మరణించిన వారి గ్రామాలకు స్వయంగా వెళ్లారు. మృతుల అంత్యక్రియల కార్యక్రమంలో పాల్గొని బాధిత కుటుంబాలను ఓదార్చారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు మృతుల కుటుంబాలకు పార్టీ తరఫున పూర్తి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అలాగే యు.కొత్తపల్లి జనసేన మండల అధ్యక్షుడు రావు అక్షయ్ బాబు కాకినాడ ఆసుపత్రికి వెళ్లి చికిత్స పొందుతున్న నలుగురు మహిళా క్షతగాత్రులను పరామర్శించి ధైర్యం చెప్పారు. బాధితులందరికీ మెరుగైన వైద్యం అందేలా ఉప ముఖ్యమంత్రి ఇప్పటికే ఆదేశాలు జారీ చేశారని, ఎవరూ అధైర్యపడవలసిన అవసరం లేదని నాయకులు స్పష్టం చేశారు.

# చిన్నారి ప్రాణం కాపాడదాం

- ఎమ్మెల్యే నల్లమిల్లి
- 6 నెలల బాబు ప్రాణాంతక వ్యాధితో పోరాటం
- ముఖ్యమంత్రి సహాయనిధి నుండి రూ 8 లక్షలు మంజూరు చేయించిన ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి

**అనపర్తి,( మనసులో మాట), మే 27:**

అనపర్తి నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ప్రకటనకు స్పందించిన పొలమూరు సొసైటీ అధ్యక్షులు సత్తి సత్యనారాయణరెడ్డి 10000 రూపాయలు,టిడిపి నాయకులు కొవ్వూరి వెంకటరెడ్డి (స్టీల్ కొట్టు శ్రీను) 25000 అందచేయడం జరిగింది. బుధవారం అనపర్తి మండలం రామవరం గ్రామంలో పొలమూరు గ్రామానికి చెందిన గుడాల ధనరాజ్ కుమారుడు సిద్దాత్ వీరన్ వైద్యం నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన రూ 8 లక్షల చెక్కుని వారి కుటుంబ సభ్యులకు అందజేసిన ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అనంతరం ఎమ్మెల్యే నల్లమిల్లి మాట్లాడుతూ,

పొలమూరు ఎన్టీఆర్ కాలనీకి చెందిన 6 నెలల అబ్బాయి సిద్దాత్ వీరన్ కి లివర్ డిజాస్టర్ రావడం జరిగింది. తల్లిదండ్రులు అనేక మంది వైద్యులను సంప్రదించగా అందరూ లివర్ మార్పిడి తప్పని సరి అని నిర్ధారించడం జరిగింది. చివరకు హైదరాబాద్ పేస్ హాస్పిటల్ లో కాలేయమార్పిడి చేయడానికి సంకల్పించడం జరిగింది. దీనికి రూ 35 లక్షలు ఖర్చుకానుంది, కాలేయ మార్పిడికి రూ 22 లక్షలు అనంతరం మెడికేషన్ కి రూ 13 లక్షలు అవసరం కానుంది. పేద కుటుంబం అయినప్పటికీ బాబు ప్రాణం కాపాడుకునేందుకు వారు ఈ వైద్యానికి సిద్దపడ్డారు. తల్లి లివర్ ఇవ్వడానికి ఫిట్ కాకపోవడంతో అమ్మమ్మ లివర్ ఇవ్వనున్నారు. శనివారం గానీ సోమవారం గానీ శస్త్రచికిత్స చేయనున్నారు. వారు నా దగ్గరకు రావడం వారికి సియం రిలీఫ్ ఫండ్ నుండి రూ 8 లక్షలు చెక్ అందజేయడం జరిగింది. పేద కుటుంబానికి చెందిన పిల్లవాడి ప్రాణం నిలిపేందుకు సహాయం చేయమని అందరినీ కోరుతున్నాను. నేను వ్యక్తిగతంగా 1 లక్ష రూపాయిలు ఆర్థిక సహాయం ఈ కుటుంబానికి అందజేస్తున్నాను. టిడిపి, జనసేన, బిజెపి నాయకులతో బాటు ఈప్రాంత పారిశ్రామిక వేత్తలు, స్వచ్ఛంద సంస్థలు దేవాలయాలకు విరివిగా విరాళాలు ఇస్తున్న అందరినీ నేను కోరతా ఉన్నానని ఎమ్మెల్యే అన్నారు, ఈ కుటుంబాన్ని ఆదుకోండి. నేను కూడా వైద్యుల ద్వారా క్రౌడ్ ఫండింగ్ కోసం హైదరాబాద్ లో ప్రయత్నం చేస్తా ఉన్నాను. మానవతా దృక్పదంతో అందరూ ముందుకు వచ్చి ఈ బాబు ప్రాణాలు కాపాడవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను అన్నారు.



